పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 116 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 28-7-2026 పేజీలు 12 వెల 5/-

## కాంగ్రెస్ వైపే తెలంగాణ

# యువత

- 'సంఘటన్ సృజన్' సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయండి
- ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా వ్యవహరించండి
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సూచన
- తెలంగాణలో పార్టీ పరిస్థితి బాగుందంటూ కితాబు!

### బీఆర్ఎస్‌కు దూరంగా నవతరం..
### బీజేపీ వైపు వెళ్లే అవకాశమే లేదు



**న్యూఢిల్లీ, జూలై 27 : మీడియా టుడే**
తెలంగాణలో యువత కాంగ్రెస్ వైపే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పార్టీ అధిష్ఠానానికి తెలిపారు. బీఆర్ఎ?సకు వారు పూర్తిగా దూరవుతున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో ఉన్న రాజకీయ, సామాజిక వాతారవణాన్ని బట్టి యువత బీజేపీ వైపు వెళ్లే అవకాశమే లేదన్నారు. ఏఐసీసీ చేపట్టిన 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో తెలంగాణ కాంగ్రెస్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. సీఎంతోపాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో తెలంగాణలో పార్టీ పరిస్థితిపై ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘంగా సమీక్షించారు. ప్రస్తుత తరుణంలో యువతను, విద్యార్థులను కాంగ్రెస్ కు అనుకూలంగా మలచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలని, ఖాళీగా ఉన్న డీసీసీలను భర్తీ చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ సమయంలో పార్టీ నేతలు అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ ఓటర్లను తొలగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి పటిష్ఠంగానే ఉందని వేణుగోపాల్ కితాబిచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో యువత పెద్దఎత్తున అనుకూలంగా ఉన్నారని చెప్పినట్లు సమాచారం. ఇటీవల ఢిల్లీలో సీజేపీ ధర్నా జరిగినప్పుడు వారికి మద్దతుగా తెలంగాణ ప్రభుత్వం ర్యాలీ నిర్వహించిన విషయాన్ని తెలిపారు. యువతకు 21 ఏళ్లకే చట్టసభలకు పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరినట్లు పేర్కొన్నారు. కాగా, తెలంగాణ కాంగ్రెస్ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం ఢిల్లీలో జరగనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డితోపాటు తాను, సమన్వయ కమిటీ సభ్యులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, భట్టివిక్రమార్క, దామోదర రాజనర్సింహ, సీతక్క సహా అందరూ హాజరవుతారన్నారు. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నేతృత్వంలో ఎస్ఐఆర్ అంశంపై ఈ సమావేశంలో మరోసారి సమగ్రంగా సమీక్షించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పనితీరు, పార్టీ కార్యకలాపాలపై కేసీ వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. రాబోయే రోజుల్లో మంత్రివర్గంలో, పార్టీ పదవుల్లో యువతకు సైతం తగిన ప్రాధాన్యం కల్పిస్తామన్నారు.

### పేపర్ లీక్ నిందితులకు
# కఠిన శిక్షలు!

- 5-10 ఏళ్ల జైలు శిక్ష.. రూ.50 లక్షల జరిమానా..
- వ్యవస్థీకృత నేరాలకు రూ.10 కోట్ల ఫైన్
- లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టిన కేంద్రం



**న్యూఢిల్లీ, జూలై 27 మీడియా టుడే**
ప్రశ్నపత్రాల లీక్ తదితర అక్రమాలకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు విధించేలా సంబంధిత చట్టాన్ని సవరించే బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. 'పబ్లిక్ పరీక్షల (అక్రమాల నిరోధక) సవరణ బిల్లు, 2026' పేరిట రూపొందించిన ఈ బిల్లును కేంద్రమంత్రి జితేంద్రసింగ్ సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు ప్రకారం.. పేపర్ లీకులకు పాల్పడే వారికి కనీసం ఐదేళ్లు గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, రూ.50 లక్షల జరిమానా విధిస్తారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిన వారికి కనిష్ఠంగా ఏడేళ్ల జైలు, రూ.10 కోట్ల వరకూ జరిమానా విధిస్తారు. కాగా, ఈ అక్రమాలపై దర్యాప్తును రెండు నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. చార్జిషీటు దాఖలైన 3 నెలల్లో విచారణ పూర్తి చేయటానికి వీలుగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసుకోవచ్చు. అవసరమైన సందర్భాల్లో కేంద్రప్రభుత్వం పేపర్ లీక్ ఘటనల మీద దర్యాప్తు చేయించటానికి స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయటానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది. సోమవారం ఉదయం లోక్‌సభ సమావేశం కాగానే ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకువచ్చారు. విద్యార్థుల మీద ఢిల్లీతో సహా పలు రాష్ట్రాల్లో దారుణంగా లాఠీచార్జి, పెల్లెట్ల వర్షం, ఏకే 47తో కాల్పులు జరపటంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలంటూ డిమాండ్ చేశారు. విపక్ష ఎంపీల నినాదాల మధ్యనే పరీక్షల బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లుపై చర్చ కోసం స్పీకర్ అభ్యర్థించినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు ఆపకపోవడంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. పేపర్ లీక్ నిరోధక బిల్లుపై చర్చకు ఆరు గంటల సమయం కేటాయించినట్లు ఓం బిర్లా తెలిపారు. కాగా, మంగళవారం పేపర్‌లీక్ నిరోధక బిల్లుపై చర్చ జరుగుతుందని, స్పీకర్ వివిధ పార్టీల సభాపక్ష నేతలతో మాట్లాడి ఒప్పించారని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## లాఠీచార్జిని సమర్థించలేం

### సీజేఐ సూర్యకాంత్ ధర్మాసనం వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూలై 27: మీడియా టుడే**
శాంతియుతంగా నిరసన తెలపడం అనేది రాజ్యాంగ కల్పించిన హక్కు అని, దాన్ని నిరాకరించలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆందోళన చేసినంత మాత్రాన పోలీసులు నిరసనకారులపై లాఠీచార్జి చేయడం లేదా బలప్రయోగం చేయడం వంటి చర్యలను సమర్థించలేమని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సోమవారం స్పష్టం చేశారు. కేవలం ఢిల్లీ ఘటనే కాదు.. మరే ఇతర సందర్భంలోనైనా పోలీసులు మితిమీరిన చర్యలకు పాల్పడితే, దాన్ని స్వతంత్రంగా పరిశీలించాలని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిరసనల సందర్భంగా పోలీసులు అనుసరించాల్సిన విధివిధానాలపై దేశవ్యాప్తంగా ఒకేవిధమైన మార్గదర్శకాలు ఉండాల్సిన అవసరం ఉందని, ప్రజాస్వామ్య ప్రక్రియకు స్వీయ క్రమశిక్షణ అవసరమని అభిప్రాయపడింది. జంతర్‌మంతర్‌లో పోలీసులు ఆందోళనకారుల పట్ల వ్యవహరించిన తీరుపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చి, జస్టిస్ మోహనలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఢిల్లీ నిరసనల్లో దాడికి గురైన పోలీసు సిబ్బంది కుటుంబసభ్యుల్లో కొందరు వేరుగా దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా న్యాయస్థానం విచారణకు స్వీకరించింది. ప్రతి ఒక్కరి ప్రాణం ముఖ్యమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. 'ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకు పోలీసులకు తగిన భద్రతా పరికరాలు ఎందుకు ఇవ్వడం లేదో పరిశీలించాలని మేం రాష్ట్ర ప్రభుత్వాలను కోరే అంశాన్ని పరిశీలిస్తాం' అని జస్టిస్ బాగ్చి అన్నారు.

# రంగనాథ్‌ను తప్పించండి!

### ఆ 63 కేసులు వేసింది భూకబ్జాదారులే చట్టపరంగా ఎదుర్కొంటా: రంగనాథ్

- హైడ్రాకు సరైన కమిషనర్‌ను నియమించండి
- తెలంగాణ సీఎస్‌కు సిఫారసు చేసిన హైకోర్టు
- ఉన్నతాధికారిగా పదే పదే కోర్టు ధిక్కరణలు
- ఏడాదిన్నరలో రంగనాథ్‌పై 63 ధిక్కార కేసులు
- కొనసాగిస్తే చట్టబద్ధమైన పాలనకు ప్రమాదం
- ప్రభుత్వానికి సూచించిన జస్టిస్ అనిల్ కుమార్
- అఫిడవిట్‌తో హైకోర్టుకు రంగనాథ్ క్షమాపణలు
- వాటిని తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం
- న్యాయ సలహా తర్వాతే అప్పీలుకు.. సర్కార్ నిర్ణయం






**హైదరాబాద్, జూలై 27 మీడియా టుడే**
ప్రభుత్వ ఆస్తులు, జలవనరుల రక్షణ, విపత్తు నిర్వహణ చర్యలు వంటి ప్రజోపయోగ పనుల కోసం ఏర్పాటైన హైడ్రాకు సరైన వ్యక్తిని కమిషనర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)కి హైకోర్టు సోమవారం విజ్ఞప్తి చేసింది. ప్రస్తుత కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను ఆ పదవి నుంచి వీలైనంత వేగంగా తొలగించాలని కోరింది. మల్కాజిగిరి మండలం లోతుకుంట సర్వే నంబర్ 1, 2లలో శాంతాశ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి సంబంధించిన 40 ఎకరాల ప్రైవేటు పట్టా భూమిలోకి వెళ్లరాదన్న ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘించడంపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలయ్యాయి. గత విచారణల సందర్భంగా హైడ్రా కమిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు.. సైన్యాన్ని సైతం మోహరిస్తామని హెచ్చరించింది. సోమవారం ఈ వ్యాజ్యాలపై జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రంగనాథ్ వ్యక్తిగతంగా హాజరు కాలేదు. అయితే, హైకోర్టుకు లిఖితపూర్వక క్షమాపణలు తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేశారు. పిటిషనర్ చేసినవన్నీ తప్పుడు ఆరోపణలని, సదరు భూమిలోకి హైడ్రా ప్రవేశించలేదని తెలిపారు. ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కోర్టు? ధిక్కరణపై రంగనాథ్ క్షమాపణలు తెలియజేశారని.. ఈ నేపథ్యంలో కేసులు ముగించాలని కోరారు. కేసులను ముగించేందుకు సిద్ధంగా ఉన్నామని, వివరణ పూర్వక తీర్పు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. రంగనాథ్ క్షమాపణలను తిరస్కరించింది. వీలైనంత వేగంగా ఆయనను హైడ్రా కమిషనర్‌గా తొలగించాలని సీఎ?సకు విజ్ఞప్తి చేసింది. "రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ ర్యాంకు కలిగిన సీనియర్ ఐపీఎస్ రంగనాథ్ పదే పదే కోర్టు ఉల్లంఘనకు పాల్పడ్డారు. పదే పదే కోర్టు ధిక్కరణకు పాల్పడుతూ న్యాయవ్యవస్థ గౌరవ మర్యాదలను అపఖ్యాతి పాలు చేసేలా వ్యవహరిస్తున్నారు. ఆయనను అలాగే కొనసాగిస్తే రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలనకు ప్రమాదం ఏర్పడుతుంది. ప్రభుత్వ ఆస్తులు, నాలాలు, జల వనరులను రక్షించే మంచి ఉద్దేశంతో హైడ్రా ఏర్పాటైంది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ ఏడాదిన్న పదవీకాలంలో ఆయనపై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు నమోదయ్యాయి. ఇలాంటి అధికారిని అలాగే పదవిలో కొనసాగిస్తే న్యాయ వ్యవస్థ గౌరవ మర్యాదలకు, చట్టబద్ధమైన పాలననకు ప్రమాదం. అనేకసార్లు ఆయనకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పెడచెవిన పెడుతున్నారు. తప్పని పరిస్థితుల్లో మరో ప్రత్యామ్నాయం లేక ఆయనను తొలగించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సిఫార్సు చేస్తున్నాం. మొదటిసారి కోర్టు ధిక్కరణ తప్పులను క్షమించవచ్చని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో పేర్కొంది. ప్రస్తుత కేసులో ఏకంగా మూడుసార్లు కోర్టు తీర్పులను ఉల్లంఘించారు. ఇది ఆయన అహంకారపూరిత స్వభావాన్ని తెలియజేస్తోంది. గ్రీకు పురాణాల్లో సర్ప రూప జల రాక్షసి(లెర్నియన్ హైడ్రా) ఉంటుంది. దానిని నియంత్రించడం దాదాపు సాధ్యం కాదు. ప్రస్తుత హైడ్రా కమిషనర్ రంగనాథ్ కూడా అలాగే తయారయ్యారు. పిటిషనర్ భూమిలోకి ప్రవేశించబోమని అడ్వకేట్ జనరల్ స్వయంగా ఇచ్చిన అండర్ టేకింగ్‌ను కూడా ఆయన పాటించలేదు. అధికారాన్ని ఏకపక్షంగా ప్రయోగిస్తే ప్రమాదకరంగా మారుతుంది.

### బడా బాబుల జోలికి
# వెళ్లని హైడ్రా

### టీబీజేపీ చీఫ్ఎన్. రాంచందర్ రావు



**హైదరాబాద్, జులై 27: మీడియా టుడే**
రాష్ట్రంలో హైడ్రాను నిషేధిస్తే పేదల ఇళ్లు సురక్షితంగా ఉంటాయని తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, ఎంఐఎం కనుసన్నల్లో హైడ్రా నడిచిందని విమర్శించారు. ఫాతిమా కాలేజీ, బడాబాబుల జోలికి హైడ్రా వెళ్లలేదని గుర్తు చేశారు. తొలి నుంచి పేదల ఇళ్లే హైడ్రా టార్గెట్ చేసిందని మండిపడ్డారు. హైడ్రాను రద్దు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థాయిలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని అభిప్రాయపడింది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని తేల్చి చెప్పింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాలను ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలు స్వాగతించాయి.

# భూకబ్జా కేసును సివిల్ కోర్టులోనే తేల్చుకోండి

- ప్రభుత్వ నిధులతో దానిని సేకరించాలన్న హైకోర్టు ఆదేశాల రద్దు
- కందికల్ భూ వివాదంపై సుప్రీంకోర్టు ఆదేశాలు



**న్యూఢిల్లీ, జూలై 27 మీడియా టుడే**
బండ్లగూడ మండలం కందికల్ గ్రామంలోని 31.25 ఎకరాల భూమికి సంబంధించిన 30 ఏళ్లనాటి భూవివాదాన్ని తిరిగి సివిల్ కోర్టులోనే తేల్చుకోవాలని సోమవారం సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఆ వివాదాస్పద భూమిని ప్రభుత్వ నిధులతో సేకరించి ఆక్రమణదారులకు ఇవ్వాలన్న హైకోర్టు నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఆ భూమి ఆక్రమణకు గురైందని పేర్కొంటూ తొలుత1995లో సుల్తాన్ మోహియుద్దీన్ ల్యాండ్ గ్రాబింగ్ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన ఆ ప్రత్యేక కోర్టు 645 మందిని ఆక్రమణదారులుగా నిర్ధారిస్తూ 1997లో తీర్పు ఇచ్చింది. ఆక్రమణదారులు ఈ తీర్పును సవాలు చేస్తూ అప్పీలు చేయగా ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థిస్తూ 2009లో హైకోర్టు నిర్ణయాన్ని వెలువరించింది. అయితే ఆక్రమణదారులు ఆ భూమిలో ఉన్న 1,000ఇళ్లను తొలగించాలంటే రూ.48లక్షలు ఖర్చవుతుందని 2010లో తహసీల్దార్ నివేదిక ఇచ్చారు. హైకోర్టు తీర్పు అమలు కాకపోవడంతో బాధితుడి కుమారులు 2019లో మళ్లీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. విచారించిన హైకోర్టు రెండు నెలల్లో ఆక్రమణలు తొలగించాలని, లేదంటే భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని 2025లో ఆదేశించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ఏప్రిల్ 16న సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. దానిపై సోమవారం జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టి, జస్టిస్ ఎన్.వి.అంజారియాల ధర్మాసనం విచారణ జరిపింది. ఒక ప్రైవేట్ భూమి కోసం ప్రజాధనాన్ని వాడటం సరికాదని తెలిపారు. ప్రైవేట్ వ్యక్తుల భూవివాదంలో ప్రభుత్వ నిధులతో భూసేకరణ చేయాలన్న హైకోర్టు ఆదేశాలపై ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. దానిని నిలిపివేస్తూ ఆదేశాలిచ్చింది. సంబంధిత డిక్రీల అమలుకు మళ్లీ సివిల్‌కోర్టునే ఆశ్రయించాలని తెలిపింది.

# బిఆర్ఎస్ పార్టీ విచ్ఛిన్నంచేసే చర్యలు మానుకోవాలి

## బిఆర్ఎస్ కార్యకర్తలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
మీడియా టుడే జూలై 27**

బ్రహ్మ దేవుడు అడ్డొచ్చిన మాజీ స్పీకర్ మధుసూదనచారి ఏమ్మెల్యేగా ఏ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తారో చెప్పాలని భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రశ్నించారు? సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా భూపాలపల్లి నియోజకవర్గం యొక్క బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఉంటూ ప్రజల కోసం పార్టీ కోసం పనిస్తున్నారు.ఆయన నాయకత్వంలోనే బిఆర్ఎస్ పార్టీ యొక్క కార్యచరణ ఉంటుంది అని వేల మంది కార్యకర్తల సాక్షిగా, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల సాక్షిగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుస్పష్టం చేసిన విషయం విధితమే కదా అన్నాడు.రాష్ట్రంలో, భూపాలపల్లి నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన చేస్తున్న పోరాటానికి ప్రజలు భ్రమరధం పడుతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీని కార్యకర్తలను విచ్చిన్నం చేస్తూ మాజీ స్పీకర్ మధుసూదనాచారి కుమారుడు నిన్న ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బ్రహ్మదేవుడు దిగివచ్చినా సరే భూపాలపల్లి నియోజకవర్గం నుండి మధుసూదనాచారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారు అని చెప్పాడు సరి కాదన్నారు.జిల్లా తెచ్చిన నాయకుడే ఎమ్మెల్యే అనికాలర్ఎగరేసి చెప్పాలని కార్యకర్తలకుచెప్పడం ఎంతవరకుస మంజసంఅంటూప్రశ్నించారు.మధుసూదన చారి పార్టీ వ్యవస్థాపక వ్యక్తిగామాకు మీరంటే చాలా అభిమానం, కానీ పార్టీ విధివిధానాలకు కట్టుబడి పని చేయాల్సిన మీరు,రాష్ట్రంలో పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ తో పాటు సమానమైన హోదా శాసనమండలి సభా ప్రతిపక్షనేతగా ఉన్న మీరు భూపాలపల్లి నియోజకవర్గం లోమాత్రం బిఆర్ఎస్ పార్టీని, పార్టీ వర్కర్స్ ను మోసం చేయాలనుకోవడందేనికి నిదర్శనమో వివరించాలి అన్నారు.భూపాలపల్లి నియ ౼జకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు తీవ్రఆందోళనకు గురిచేస్తున్నాయి అన్నారు.అధికార కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలసమస్యల౼ై నిరంతరం పోరాటం చేస్తూపార్టీనిగ్రామస్థాయినుంచి మరింత బలోపేతం చేస్తున్నఈసమయంలో,పార్టీలో అంతర్గత విభేదాలకుతావిచ్చేవ్యాఖ్యలు కార్యకర్తల్లో అయోమయం ,నిరుత్సా హాన్నికలిగిస్తున్నాయిఅన్నారు .మీరమీకుమారుడ ౼చేసేవ్యాఖ్యలు, పార్టీఅధిష్ఠానం నిర్ణయాలకుభిన్నమైనసందే శాన్నికార్యకర్తలకు పంపించే ప్రమాదం ఎంతగానో ఉందన్నారు.అభ్యర్థులఎంపిక,పార్టీ భవిష్యత్ వ్యూహాలపై నిర్ణయం తీసుకునేపూర్తి అధికారం,పార్టీఅధి నాయకత్వానిదేతప్ప,వ్యక్తిగతపకటనలద్వారా కార్యకర్తలను అయోమయంలో కినెట్టడం పార్టీ ప్రయోజనాలకు ఏమాత్రం అనుకూలం కాదు అని తెలిపారు.ఒక రాజకీయ పార్టీలోవ్యక్తుల కంటే పార్టీ సిద్ధాంతం,పార్టీ క్రమశిక్షణ,పార్టీ నిర్ణయాలకే అత్యున్నత ప్రాధాన్యం ఉండాలి అని అన్నారు.వ్యక్తిగత అభిప్రాయాలు లేదా ఆకాంక్షలు కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యక్తమైతే,దాని వల్లలాభపడేది ప్రత్యర్థి పార్టీలే తప్ప బీఆర్ఎస్ కాదు అని తెలియజేశారు.రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకుల కుటుంబసభ్యుల నుంచి వచ్చే ప్రతి వ్యాఖ్య కార్యకర్తలపై ప్రభావం చూపుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతోఉందన్నారు.భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీనిమరింతబలోపేతం చేయాలంటే,ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పార్టీ అధిష్ఠానం నిర్ణయాలకు కట్టుబడి పని చేయవలసి ఉందన్నారు. వ్యక్తిగత వర్గాలు,సమాంతర సమావేశాలు,భిన్న సంకేతాలు పార్టీఐక్యతను బలహీనపరుస్తాయి అన్నారు.ఇది కార్యకర్తల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి, ప్రజల్లో పార్టీపై తప్పుడు సందేశాన్ని తీసుకెళ్లే ప్రమాదం ఉందన్నారు.అందువల్ల బీఆర్ఎస్ పార్టీ అధినేత గౌరవ కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ కేటీఆర్ భూపాలపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితిపై దృష్టి సారించి,పార్టీ శ్రేణులకు స్పష్టమైనమార్గదర్శకత్వం అందించాలనిబీఆర్ఎస్ నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.పార్టీ కోసంఎన్నో ఏళ్లుగా కష్ట పడుతున్న నిబద్ధత కలిగిన కార్యకర్తల మనోధైర్యాన్ని కాపాడటం, పార్టీలోఐక్యతనుబలో౼ ఎతంచేయడం, అధిష్ఠానంనిర్ణయాలకు విరుద్ధంగా సందిగ్ధత కలిగించే చర్యలను నివారించడం అత్యవసరం ఎంతో ఉందన్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ మా విజ్ఞప్తి ఒక్కటే.మనలక్ష్యం వ్యక్తులను గెలిపించడంకాదు,కేసీఆర్ ఆశయాలను,కేటీఆర్ నాయకత్వాన్నిబలో పేతం చేస్తూభూపాలపల్లినియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేయడం,కారుగుర్తు విజయానికి కృషి చేయడం ప్రతి ఒక్క నాయకుని లక్ష్యం, ప్రతి కార్యకర్త ఆశయమని వారన్నారు.పార్టీ అధిష్ఠానం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని గౌరవిస్తూ,అధికారికంగా నియమించబడిననియోజకవర్గ ఇన్చార్జి గండ్ర వెంకట రమణారెడ్డి నాయకత్వంలో సమిష్టిగాముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుంది కాబట్టి ఆదిశగా పనిచేద్దామని కార్యకర్తలు ఈ సందర్భంగా కోరారు.

# ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక

## నూతనఅధ్యక్షకార్యదర్శులుగా బుర్ర స్వాతి బందు సుజాత

**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే జూలై 27:**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ భవన్ లో సోమవారం జరిగిన ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా బుర్ర స్వాతి కార్యదర్శిగా బందు సుజాత ఆఫీస్ బేరర్లు గా సుస్మితా స్వరాజ్, రుద్రమరాజు ,దీపక్ వాత్సల్యత, కిరణ్మయి,వంశీ ఉపాధ్యక్షులుగా లవన్, విష్ణు రమ్య,సహాయకార్యదర్శులుగా బాలకృష్ణ, ట్రెసరర్ గా అస్రిక్, సోషల్ మీడియా ఇంచార్జీ గా రోహన్ తేజ జిల్లా కమిటీ సభ్యులుగా అభినయ్ హిందూ మనోజ్ లు ఎన్నుకోవడం జరిగింది.జిల్లాలో లా కాలేజ్,ఇంజనీరింగ్, నవోదయకాలేజీలుఏర్పాటుచేయాలనిజిల్లాఉ పాధ్యక్షులుగా ఎన్నికైన సుస్మిత స్వరాజ్ తీర్మానాలు ప్రవేశపెట్టగా అధ్యక్ష వర్గం దీనిని ఆమోదించింది.నూతన కమిటీఉద్దేశిం చిముఖ్యఅతిథిగాహాజరైనఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు వేమన మాట్లాడుతూ ఈదేశంలో అంబేద్కర్,మహాత్మ జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే,భగత్ సింగ్ కొనసాగించే దానికోసం విద్యారంగ సమస్యలపై జిల్లా కమిటీ నిరంతరాయంగా మహనీయుల స్ఫూర్తితో పోరాటాలు చేయాలని సూచించి నూతన జిల్లా కమిటీకి ఆయన అభినందనలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన మాకు



మా ఎన్నికకు సహకరించిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞ అభినందనలు తెలియజేశారు.

# తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం ద్వారా రైతులు పారిశ్రామికవేత్తగా మారే అవకాశం ఉందని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**(మీడియా టుడే) జూలై 27**

సోమవారం తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకం పై రైతులకు కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు మహిపాల్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు సమావేశం లో ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, డిఆర్డిఓ శ్రీనివాసరావు, రైతులు ప్రజాప్రతినిధులతో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులు మరియు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తేనెటీగల, పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.. ఇవి గ్రామీణ ప్రాంతాల్లో అదనపు ఆదాయాన్ని, ఆర్థిక భద్రతను అందించే ముఖ్యమైన వ్యవసాయాధారిత, ఉద్యాన అనుబంధ రంగాలుగా చెప్పుకోవచ్చు అన్నారు.. :నిరుద్యోగ యువత, మహిళలు, రైతులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు. కల్పించబడతాయి అన్నారు.: ప్రభుత్వ పథకాల ద్వారా సబ్సిడీలు, శాస్త్రీయ పద్ధతిలో శిక్షణా కార్యక్రమాల ఏర్పాటు. చేస్తున్నట్లుఅదనపు ఆదాయం పెంపొందించే విధంగా తేనె, పుట్టగొడుగుల ఉత్పత్తులకు మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని యూనిట్ల ఏర్పాటు. చేసుకోవాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో కుటీర పరిశ్రమగా పుట్టగొడుగుల సాగు. తేనెటీగల పెంపకం ద్వారా అదనపు ఆదాయ వనరులు. సమకూరు తాయన్నారు : ఉద్యాన వన మరియు పట్టు పరిశ్రమ శాఖల ద్వారా అందే సబ్సిడీలు, శిక్షణ వివరాలు. సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి. సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కృష్ణ గౌడ్. బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్ మైపాల్ రెడ్డి రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగిత్యాల రైతు బజార్‌ను పరిశీలించిన అధికారులు

**రహదారిపై కాకుండా రైతుబజార్ లోపల విక్రయించాలని వ్యాపారస్తులకు సూచించిన నాయకులు మరియు అధికారులు.**

**హోల్సేల్ వ్యాపారులు ఒకవైపు-రైతులు ఇంకోవైపు కూర్చొని విక్రయించాలని పోలీసులు వ్యాపారులకు సూచన..**

**జగిత్యాల మీడియా టుడే- జూలై 27**

జగిత్యాల రైతు బజార్ వద్ద రోడ్డుపై కూర్చొని కూరగాయలు మరియు ఇతర సామాగ్రి అమ్మకాలు చేయడం వలన వచ్చి పోయేవారితో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని వాటిని నివరించడానికి తక్షణ చర్యలు ట్రాఫిక్ ఎస్సై. మల్లేశం చేపట్టారు.. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ , మరియు స్థానిక వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మితో కలిసి రైతు బజార్ వద్ద వ్యాపారం చేస్తున్న వారితో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, కౌన్సిలర్ అరవ లక్ష్మిజగిత్యాల రైతు బజార్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈరోజు మున్సిపల్ కమిషనర్ శ్రీ సత్య ప్రణవ్ గారు, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ మల్లేశం గారు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి అరవ లక్ష్మి గారు సంయుక్తంగా రైతు బజార్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతు బజార్ వెలుపల రహదారిపై కూర్చొని కూరగాయలు విక్రయిస్తున్న రైతులతో అధికారులు మాట్లాడారు. అనంతరం వారిని రైతు బజార్ లోపలికి వెళ్లి విక్రయాలు నిర్వహించాలని సూచించి, లోపలికి పంపించారు.అలాగే రైతు బజార్‌లో ఉన్న హోల్‌సేల్ వ్యాపారులతో కూడా అధికారులు చర్చించారు. హోల్‌సేల్ వ్యాపారులు ఒక వైపు మాత్రమే వ్యాపారం నిర్వహించేలా, రైతులకు ప్రత్యేకంగా స్థలం కల్పించి వారు రైతు బజార్ లోపలే విక్రయాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని



సూచించారు.౼ ౖతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రజలకు కూడా అసౌకర్యం లేకుండా రైతు బజార్‌లో క్రమబద్ధమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ అధికారులకు ఆదేశించారు. రైతులు కూడా రహదారులపై కాకుండా రైతు బజార్ లోపలే విక్రయాలు నిర్వహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ పరిశీలనలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ గారు, టీపీబీఓ శ్రీకర్ గారు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ చందు గారు, రాజేష్, రవి, అరుణ్, రమేష్, అశోక్, లక్ష్మీనారాయణ, విష్ణు, వివేక్ తదితర మున్సిపల్ సిబ్బంది మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో వరుణ యాగం నిర్వహణ



**మీడియా టుడే వలిగొండ జూలై : 27**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలోసోమవారం రోజు దేవస్థానంలో ఆవరణలో వరుణ యాగం నిర్వహించి వర్షాలు కురిసి రైతులు పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమైనదని దేవస్థాన కార్య నిర్వాహణాధికారి కొత్తపల్లి వెంకటయ్య పత్రిక ప్రకటనలో తెలియచేశారు.

# డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో ఘనంగా SIR కార్యక్రమం



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్) జూలై 27 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని డాక్టర్స్ కాలనీ డివిజన్లో డివిజన్ అధ్యక్షులు నల్లంకి ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో SIR (Special Intensive Revision) కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే ప్రక్రియపై కార్యకర్తలకు అవగాహన కల్పించడంతో పాటు, అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి వారి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, తొలగింపులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.డివిజన్‌లోని ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా పార్టీ నాయకులు, బీఎల్ఏలు మరియు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని డివిజన్ అధ్యక్షులు నల్లంకి ధనరాజ్ గౌడ్ పిలుపునిచ్చారు

# ఘనంగా విజయదుర్గ కాలనీలో బోనాల ఘట్టాల ఊరేగింపు

**ఊరేగింపులో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,**

**మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 27 న్యూస్,**

మహేశ్వరం నియోజకవర్గం లోని జీహెచ్ఎంసీ పరిధి బడంగ్‌పేట్ డివిజన్‌లోని విజయదుర్గ కాలనీలో బోనాల పండుగ సందర్భంగా ఘనంగా నిర్వహించిన ఘట్టాల ఊరేగింపు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఘట్టాల ఊరేగింపులో కాలనీవాసులు, మహిళలు, యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు పారిజాత నర్సింహారెడ్డి గారికి ఘన స్వాగతం పలికి, బోనాల పండుగను సామరస్య వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు

# రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యమకారుల ఫోరం విజ్ఞప్తి



**మీడియా టుడే వలిగొండ జూలై : 27**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గంధ మల్ల బాలయ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటుచేసిన కేకే కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ కేకే కమిటీ కాలయాపన చేయకుండా ప్రజాపాలనలో భాగంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలను అమలు పరచాలని ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17 తేదీలోపు సంక్షేమ పథకాలను అమలుపరచాలని కోరారు. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ మల్లశీ వెంకటేశం, ఎక్కల దేవి శ్రీనివాస్, కన్నె కంటి శ్రీనివాసచారి, ఎడవెల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కారుల హామీలు వెంటనే అమలు చేయాలి

### కాలయాపన చేస్తే ఉద్యమం ఉధృతం

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకుల హెచ్చరిక

**జగిత్యాల -మీడియా టుడే జూలై 27**




తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్, చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు, జగిత్యాల జిల్లా ఉద్యమ కారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్మెన్ శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కేకే కమిటీ ద్వారా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను రెండు నెలల లోపు కాలయాపన చేయకుండా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కేకే కమిటీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి నివేదికను సమర్పించాలని కేకే కమిటీకి సూచించడం జరిగింది. స్వరాష్ట్రం కోసం వంటావార్పు, రాస్తారోకో, రైలరోకో, సాగరహారం మిలియన్ మార్చ్ లాంటి ఉద్యమాలతో పోరాడాం. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే అదే స్థాయిలో మళ్లీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కళాకారుల విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు, కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి ఆదేశాల మేరకు ఈరోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యమకారులకు మరియు ఉద్యమ కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని, అర్హులైన నిరుపేద కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని లేని పక్షంలో ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కళాకారులతో మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఉద్యమ నాయకులు ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి , తొలి మలిదశ ఉద్యమ నాయకులు దేవరాశెట్టి జనార్ధన్ , నచుపల్లి రెడ్డి, నియోజకవర్గం కన్వీనర్ కొంద్రా ప్రేమ్ కుమార్ , అరుముల్ల ఉమేందర్, మరాఠి గంగారెడ్డి, పరకాల వేణుగోపాల్, జుట్టు శంకర్ వేముల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిశీలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 27**

:ప్రజావాణికార్యక్రమంలో స్వీకరించిన అర్జీలనుసంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, త్వరితగతినపరిష్కరించేందుకు తగిన చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.?సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుంచి ఆయన స్వయంగా వినతులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో మొత్తం 71 దరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన దరఖాస్తులు తగు చర్యల నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని స్పష్టం చేశారు. బాధితులకు తగిన న్యాయం జరిగేలా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు.?ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, భూపాలపల్లి ఆర్డిఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియలో భాగంగా ప్రశాంతి హిల్స్ డివిజన్‌లో ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 27 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్--58లో SIR (Special Intensive Revision) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ప్రజాజ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు శ్రీ సామిడి గోపాల్ రెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ల నెం. 174, 177, 178, 179 పరిధిలో నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. దీూలు మరియు దీూలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరించడం, అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయడం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దీూలు గుమ్మల రవీందర్ రెడ్డి, సామిడి చరణ్ రెడ్డి, అరుణ, గండికోట అంజయ్య, సార్ల రవి, మూర్తి తదితరులు పాల్గొని ఓటర్లకు అవసరమైన సూచనలు అందించారు. ఓటర్లందరూ తమ వివరాలను సరిచూసుకుని, అవసరమైన సవరణలు చేసుకోవాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.

## నాదర్‌గుల్ అంబేద్కర్ నగర్‌లో దయనీయంగా మారిన సీసీ, బీటీ రోడ్లు -- వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ , జూలై 27: న్యూస్,**



మహేశ్వరం నియోజకవర్గంలోని నాదర్‌గుల్ అంబేద్కర్ నగర్ ప్రాంతంలో సీసీ, బీటీ రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై నీరు నిలిచి, మట్టి పేరుకుపోవడంతో గుంతలు కనిపించకుండా పోయి వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.స్థానికుల కథనం ప్రకారం, ఒకప్పుడు సుమారు 60 అడుగుల వెడల్పు ఉన్న ఈ రహదారి ప్రస్తుతం ఆక్రమణలు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇరుకుగా మారింది. దీంతో ప్రతిరోజూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్‌కు చెందిన చిత్రం నరేష్ మాట్లాడుతూ, ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. వెంటనే రోడ్లకు శాశ్వత మరమ్మతులు చేపట్టి, గుంతలను పూడ్చి, ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు. స్థానిక ప్రజల సమస్యను అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మణుగూరులో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ దాడులు

### - ద్విచక్ర వాహనంలో 4.760 కిలోల గంజాయి పట్టివేత.. ఒకరు అరెస్ట్,అదుపులో మైనర్.



**మణుగూరు/అశ్వాపురం,జూలై 27(మీడియా టుడే):** మణుగూరు సమీపంలో ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ద్విచక్ర వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 4.760 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఒక వ్యక్తిని అరెస్ట్ చేయగా, మరో మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు బృందం అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామంలోని సీతారామ కాలువ వద్ద ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వస్తున్న హీరో గ్లామర్ (ఓరా 24 ఆూ 6802) ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా, అందులో 4.760 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది.పట్టుబడిన వ్యక్తిని నల్గొండ జిల్లా హనుమాన్‌నగర్‌కు చెందిన జాల సందీప్‌గా గుర్తించారు. అతనితో పాటు ఉన్న ఒక మైనర్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరు ఒడిశాలోని కలిమెల నుంచి హైదరాబాద్‌కు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు.నిందితుల వద్ద నుంచి గంజాయి, ద్విచక్ర వాహనం, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.2.96 లక్షలుగా అంచనా వేశారు. కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కోసం స్వాధీనం చేసుకున్న వస్తువులను మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.ఈ ఆపరేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు వీరబాబు, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే 1800-425-2523 టోల్‌ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# స్థానిక రాజకీయాలపై మహిళా నేతల మధ్య చర్చ

### అధికార పార్టీ స్కాములు, స్కీములు, కుంభకోణాలు - గుట్టలు గుట్టలు తవ్వుతున్న పట్టించుకునే వారే లేరు

### బ్లాక్ మార్కెట్లో డిఏపి మరియు యూరియా..-పార్టీ మారిందే స్కాముల కోసం... భోగ శ్రావణి..

### కెసిఆర్ చెట్లు పెడితే వీళ్లు తొలగిస్తున్నారు.. దావా వసంత-అంటూ భోగ శ్రావణి- దావా వసంతల మధ్య సంభాషణ

**జగిత్యాల మీడియా టుడేజూలై27**

తెలుగులో కొన్ని సామెతలు ఉన్నాయి..అందులో ఒకటి శత్రువుకు శత్రువు మన మిత్రువు.. ఇక్కడ ఆ సమేత ను కళ్ళకు కట్టినట్లు ఇద్దరు మహిళ నేతలు మనకు చూపించారు..ఆ సామెతను ఈ ఇద్దరు మహిళ నేతలు పరిగణలోకి తీసుకున్నారు..సోమవారం రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి.. బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత వేరువేరుగా ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి వచ్చారు..కొస మెరుపు ఏంటంటే ఇద్దరు కూడా ఒకే అంశం గురించి..యూరియా మరియు డిఏపి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నారని వీరిద్దరూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు..ఆ తర్వాత కాసేపు సరదాగా మొదలైన వీరి సంభాషణ వీరిద్దరి నీ రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసిన వీరి మాజీ నాయకుడు ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ పై చర్చ మొదలుపెట్టారు. .మైనింగ్ కు ఎవరు అనుమతించారని భోగ శ్రావణి అడిగితే.. గుట్టలు, గుట్టలు మొరం తవ్వుతున్న మైనింగ్ అధికారులు స్పందించడం లేదంటూ మైనింగ్ ఏ.డి మరియు కలెక్టర్ గారు కూడా స్పందించడం లేదంటూ దావ వసంత అన్నారు. .భూబకా సురల కడుపులోకి కోట్లు పోవాలి కాబట్టి కొండలు కరగాలి అంటూ శ్రావణి సెటైర్ వేశారు..కెసిఆర్ చెట్లు పెడితే వీరు తొలగిస్తున్నారు. .గుట్టలు కరిగించడానికి, బ్లాక్ మార్కెట్లో దందా నడపడానికి ప్రభుత్వం అండగా ఉంది..స్థానిక నాయకులు కూడా



వారికి అండగా ఉన్నారు అని వసంత అంటేపార్టీ మారింది స్కాముల కోసమే కదా అంటూ శ్రావణి పంచ్ ఇచ్చారు..ఇండ్లలో స్కాం, మట్టిలో స్కాం, ఇసుకలో స్కాం, చివరికి రైతు పండించే పంటకు కావలసిన ఎరువులలో కూడా స్కామ్ అంటూ శ్రావణి ముగించారు..

# రెండు నెలల వేతనంతో నిరు పేద కుటుంబాలకు కౌన్సిలర్ బాసట




**మంథని, జూలై 27 (మీడియా టుడే)**

ప్రజలకు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేస్తూ మంథని మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బోయిన్ పేట కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి కుమార్ తమకు వచ్చిన రెండు నెలల కౌన్సిలర్ వేతనాన్ని బోయిన్‌పేట అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగించారు. ఈ సందర్భంగా సోమవారం బోయిన్‌పేటకు చెందిన నాలుగు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గెలిచిన తర్వాత మరచిపోయే నాయకులు ఉన్న ఈ రోజుల్లో, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రజాప్రతినిధి బాధ్యత అనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోతరవేని శ్రీలత క్రాంతి కుమార్ తెలిపారు. రాజకీయ పార్టీల మద్దతు లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి, ప్రజల ఆశీర్వాదంతో జిల్లా లోనే భారీ మెజారిటీతో గెలిచిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల కౌన్సిలర్ వేతనాన్ని ప్రజలకే వినియోగిస్తానని ప్రకటించగా, అందులో భాగంగా రెండు నెలల వేతనంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పేద కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బియ్యం, కిరాణా సరుకులు, నిత్యావసర వస్తువులను అందజేసి వారికి అండగా నిలిచారు. ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉండటం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్వంత డబ్బులతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన పోతరవేని శ్రీలత క్రాంతి కుమార్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం, అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలవడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు..ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోనని, బోయిన్‌పేట అభివృద్ధి, వార్డు ప్రజల సంక్షేమం, పేదల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు..నీతి, నిజాయితీ, నిస్వార్థంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రజల సహకారం, విశ్వాసంతోనే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బోయిన్‌పేటను ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# అభివృద్ధి ముసుగులో అవినీతి

### - కోదాడ యూజీడీ పనులపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర అభ్యంతరం

### వెంటనే పనులను నిలిపివేయాలి



**కోదాడ, జూలై 27 (మీడియా టుడే)-:**

కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన సోమవారం కోదాడ పట్టణంలో ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణంలో చేపడుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనుల పేరుతో భారీ అవినీతి జరుగుతోందని ఆరోపించారు. నాణ్యతలేని నిర్మాణ పనులతో పట్టణ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న యూజీడీ పనులు ప్రజలకు ప్రయోజనం చేకూర్చడం కంటే కొత్త సమస్యలకు దారితీసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. 2004 నుంచి 2009 మధ్యకాలంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంతో పాటు 40 గ్రామాల్లో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సింగారం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారని గుర్తు చేశారు. అయితే ఇంజినీరింగ్ వైఫల్యాల పేరుతో కోట్లాది రూపాయల దోపిడీ జరిగిందని, అదే తరహాలో ప్రస్తుతం యూజీడీ ప్రాజెక్టును కూడా అవినీతికి కేంద్రంగా మార్చారని ఆరోపించారు.యూజీడీ ప్రాజెక్టు టెండర్ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు టెండర్ విలువ ?182 కోట్లు మాత్రమే కాగా, ప్రజలకు విడుదల చేసిన ప్రకటనల్లో ?258 కోట్లుగా చూపిస్తున్నారని తెలిపారు. ఈ రెండు మొత్తాల మధ్య ఉన్న వ్యత్యాసమైన కోట్లాది రూపాయలు ఎక్కడికి మళ్లించబడ్డాయో ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ప్రస్తుతం యూజీడీ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ బ్లాక్‌లిస్టులో ఉన్న సంస్థ అని పేర్కొన్నారు. ఆ సంస్థపై కోర్టుల్లో కేసులు కూడా పెండింగ్‌లో ఉన్నప్పటికీ, అదే సంస్థకు పనులు అప్పగించడం వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం వెల్లడించాలని ప్రశ్నించారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే సంస్థలకు ఇలాంటి కీలక పనులు అప్పగించడం అనుమానాలకు తావిస్తోందని అన్నారు.కోదాడ పట్టణ ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, అనుభవజ్ఞులైన ఇంజినీరింగ్ నిపుణులతో, నాణ్యతా ప్రమాణాలకుఅనుగుణంగాపనులను పునఃప్రారంభించాలని ఆయన కోరారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా పనులు నిర్వహిస్తేనే దీర్ఘకాలిక ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు.పట్టణ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే నర్సరీల్లో నాటిన మొక్కలు ఎండిపోతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ కూడా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ విషయాలపై మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించగా సిబ్బంది కొరత ఉందని సమాధానం చెప్పారని తెలిపారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మున్సిపాలిటీలో 70 మంది కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించడం జరిగిందని, ప్రభుత్వం మారిన తర్వాత వారందరినీ తొలగించడంతో పట్టణ పారిశుద్ధ్యం, నిర్వహణ వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న యూజీడీ పనులు నాసిరకం నిర్మాణంతో సాగుతున్నందున భవిష్యత్తులో ప్రజలకు లాభం కంటే నష్టమే ఎక్కువగా వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల ఈ పనులను వెంటనే నిలిపివేసి, బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్‌ను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోదాడ నియోజకవర్గంలో అవకాశం ఉన్న ప్రతి చోట అవినీతి చోటుచేసుకుంటోందని ఆరోపించిన ఆయన, ప్రజలు మోసపోకుండా కాపాడే బాధ్యత తమపై ఉందన్నారు. కోదాడలో జరుగుతున్న అవినీతిని అరికట్టడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.చివరిగా జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని యూజీడీ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని, బ్లాక్‌లిస్టులో ఉన్న కాంట్రాక్టర్‌ను రద్దు చేసి నాణ్యతా ప్రమాణాలతో పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ తరపున బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై కార్యాచరణ ప్రకటించి, న్యాయమైన ఆకాంక్షలను తక్షణమే నెరవేర్చాలి

## తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు. రమేష్



**కోదాడ, జూలై 27 (మీడియా టుడే)-:** కోదాడ పట్టణంలోని ఉద్యమకారుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన ఆకాంక్షలను తక్షణమే నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వినయపూర్వకంగా కోరుతున్నామని ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే కమిటీ కాలయాపన చేయకుండా తన నివేదికను త్వరగా సమర్పించి, ప్రభుత్వం వెంటనే కార్యాచరణ ప్రకటించాలని ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగేలా పారదర్శకంగా, వేగవంతంగా చర్యలు చేపట్టాలని కోరారు.ప్రధాన డిమాండ్లుప్రతి తెలంగాణ ఉద్యమకారునికి అధికారిక గుర్తింపు కార్డు జారీ చేయాలి.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సన్మానించాలి.ఉద్యమకారులు మరియు వారి కుటుంబాలకు ఉచిత ఆరోగ్య బీమా, వైద్య సదుపాయాలు కల్పించాలి.ఉద్యమకారుల పిల్లలకు విద్యా సహాయం, స్కాలర్‌షిప్‌లు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్ల కేటాయింపు కల్పించాలి.అర్హులైన ఉద్యమకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి.ఉద్యమకారులకు బస్సు, రైల్వే ప్రయాణంలో ఉచిత లేదా రాయితీ సౌకర్యం కల్పించాలి.అమరవీరుల కుటుంబాలకు సమగ్ర సంక్షేమం, ఆర్థిక భరోసా అందించాలి.ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి.ప్రభుత్వం ఉద్యమకారుల ఆకాంక్షలను గౌరవించి, కేకే కమిటీ నివేదిక ఆధారంగా ఆలస్యం లేకుండా నిర్ణయాలు తీసుకొని, ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం కోరుతోంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తోటపల్లి నాగరాజు, ఉద్యమకారుల ఫోరం మునగాల మండల అధ్యక్షులు పోలంపల్లి. వెంకటేశ్వర్లు అనంతగిరి మండల అధ్యక్షులు సైదులు, చిలుకూరు మండలం దుగ్గబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ కలెక్టరేట్:( మీడియా టుడే) జూలై 27, 2026**

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంటమార్పిడి విధానాలతోనే రైతులకు మేలు కలుగుతుంది

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ గ్రామీణం: (మీడియా టుడే) జూలై 27, 2026**

పంట మార్పిడి విధానాలతోనే రైతులకు ఎక్కువ మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నాయని, రైతులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేయాలని సూచించారు. పత్తి, కందులు, కూరగాయలు, ఆయిల్ పామ్, ఇతర రకాల ఉద్యానవన పంటల సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ పంటల సాగుతో రైతులకు లాభాలు వస్తాయని చెప్పారు. ప్రభుత్వాలు కూడా ఆయిల్ పామ్ పంటల సాగును ప్రోత్సహిస్తున్నాయని వివరించారు. గతంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటి, ప్రస్తుతం జిల్లా రైతులు అధిక లాభాలు పొందుతున్నారని చెప్పారు. రైతులు ఆయిల్ పామ్ పంటల సాగువైపు దృష్టి పెట్టాలని తెలిపారు. తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమ, తక్కువ నీటి లభ్యత వంటి సౌకర్యాలతోనే ఎక్కువ లాభాలు వస్తాయని వివరించారు. అవసరానికి మించి ఎరువులను వాడరాదని పేర్కొన్నారు. పంట రకం, నేల స్వభావం బట్టి అధికారుల సూచన మేరకు, తగిన ఎరువులను తగిన మోతాదులోనే వాడాలన్నారు. నానో యూరియా వాడకం వైపు అడుగులు వేయాలని తెలిపారు. పలువురు రైతులకు పత్తి, కూరగాయలు, తదితర పంట విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విత్తన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా



వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, సర్పంచ్ సుప్రియ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి కోసం టవర్ ఎక్కిన వ్యక్తి






**మిర్యాలగూడ జూలై 27 (మీడియా టుడే)**

బంగారుగడ్డ 31 వ వార్డు కు చెందిన ఎండీ యూనూస్ గారు, డబల్ బెడ్రూమ్ ఇందిరమ్మ ఇల్లు రాలేదన్న ఆవేదనతో జివో టవర్ ఎక్కి నిరసన తెలిపారు. అతడు పెయింటర్ గా జీవనం సాగిస్తున్నాడు పేంటర్, సన్నాఫ్ యూసుబ్ అని తెలిసింది.

**పోలీసుల స్పందన:**

టూటౌన్ సీఐ రామనర్సయ్య గారు, ఎస్సై ఆంజనేయులు, ట్రాఫిక్ ఎస్సై× శ్రీనివాస్ వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి ఆయనతో మాట్లాడి సురక్షితంగా కిందికి దింపారు. ఫైర్ సర్వీస్ కూడా రెడీగా ఉంది. పెద్ద ప్రమాదం జరగకుండా ఉండడం అందరికీ ఊరట.మీరు చెప్పినట్టు ఇల్లు రాని ఆవేదన అర్థమవుతుంది. చాలా మంది పేద కుటుంబాలకు ఇది పెద్ద కల. కానీ టవర్ ఎక్కడం వల్ల ప్రాణాలకు ముప్పు ఉంటుంది. పోలీసులు సంయమనంతో వ్యవహరించి ప్రాణాలు కాపాడడం మంచి విషయం.ప్రభుత్వ అధికారులు ఇలాంటి సమస్యలు ఉన్నవారి లిస్ట్‌ను మళ్లీ వెరిఫై చేసి, అర్హులకు ఇళ్లు త్వరగా ఇస్తే ఇలాంటి తీవ్ర నిర్ణయాలు పరిణామాలు జరగకుండా ఉంటాయని ప్రజలు కోరుకుంటున్నారు

# మండల ప్రత్యేక అధికారి జగన్నాథ్ రావు అధ్యక్షతన సమీక్ష సమావేశం



మీడియా టుడే వలిగొండ జూలై : 27 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో మండల సమీక్ష సమావేశం మండల ప్రత్యేక అధికారి జగన్నాధ్ రావు అధ్యక్షత నిర్వహించడం జరిగినది .ఈసమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత, వ్యవసాయ అధికారి శృతి, పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్ జి. సందీప్ రెడ్డి, ఏపీఓ పరుశు రాములు, ఏపీఎం అంజయ్య, ఈసీ బి.పి. విక్రమ్, హౌసింగ్ సహాయ ఇంజనీర్లు కిరణ్, టి. అశోక్, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లు పురోగతి, గ్రామస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, చేపట్టవలసిన అభివృద్ధి పనుల గుర్తింపు, కూలీల సమీకరణ, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) నిబంధనల సమర్థవంతమైన అమలు, మ్యాజిక్ సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్లు, ఓపెన్ వెల్ రీచార్జ్ పనులు, తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీతో చేపడుతున్న ఫార్మ్ పాండ్‌లు మరియు కామన్ సోక్‌పిట్ల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పురోగతి, వాటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా, వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో, ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని వర్షపు నీటిని సంరక్షించడం అత్యంత అవసరమని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జలసిరి కార్యక్రమంను సమర్థవంతంగా అమలు చేసి, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పునరుద్ధరణ, నీటి వనరుల స్థిర వినియోగానికి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని ప్రత్యేక అధికారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి జగన్నాథ్ రావు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బొంద్రట్ గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

**తానూరు, జూలై 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**



తానూరు మండలంలోని బొంద్రట్ గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీంద్ర పటేల్, విద్యుత్ శాఖ లైన్‌మ్యాన్ సాయినాథ్, ఉప సర్పంచ్ బత్తి శివ, బీజేపీ నాయకుడు నాగేంద్ర పటేల్, మాజీ వార్డు సభ్యుడు దత్త హరి, హెల్పర్ బాబు, సాయినాథ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కావడంతో హనుమాన్ మందిర్ కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యలు తగ్గి, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని వారు తెలిపారు.నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పట్ల హనుమాన్ మందిర్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రజల సమస్యను పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గీతం నృత్య స్టూడియోలను ప్రారంభించిన కళైమామణి నందిని రమణి

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 27 :** ప్రముఖ భరతనాట్య కళాకారిణి, పండితురాలు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత కళైమామణి నందిని రమణి, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం కొత్తగా స్థాపించిన నృత్య స్టూడియోను సోమవారం ప్రారంభించారు. ఈ అత్యాధునిక సౌకర్యాలు, కళా విద్యను బలోపేతం చేయడానికి, సృజనాత్మక అభ్యాసం, కళాత్మక నైపుణ్యం కోసం విద్యార్థులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడానికి గీతం నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తాయని ఆమె అభిప్రాయపడ్డారు. తొలుత ఆమె గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో కొత్తగా చేరిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఇండక్షన్ కార్యక్రమంలో 'నృత్యం, సంస్కృతి, సమాజం' అనే అంశంపై స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు. నూతన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, నృత్యం, సంస్కృతి, సమాజం మధ్య ఉన్న విడదీయరాని బంధాన్ని నందిని రమణి అనర్గళంగా వివరించారు. ప్రదర్శన కళలు భారతదేశపు గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో, అలాగే వ్యక్తిగత శీలాన్ని, సామూహిక గుర్తింపును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆమె నొక్కి చెప్పారు. ప్రఖ్యాత విదుషి టి. బాలసరస్వతితో తనకున్న అనుబంధానికి సంబంధించిన మధుర జ్ఞాపకాలను కూడా ఆమె పంచుకున్నారు. భారతదేశపు అత్యంత విశిష్టమైన శాస్త్రీయ నృత్య సంప్రదాయాలలో ఒకటైన దాని గురించి విద్యార్థులకు అరుదైన అంతర్దృష్టులను అందించారు. అలాగే పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్ రచించిన బెహాగ్ రాగంలోని ఒక జావళి ఆకర్షణీయమైన ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ జావళిని ఆమె బాలమ్మ (విదుషి టి.బాలసరస్వతి) వద్ద నేరుగా నేర్చుకున్నారు. ఆమె ప్రదర్శన, విద్యార్థులు, అధ్యాపకులకు ప్రఖ్యాత బాలసరస్వతి శైలి యొక్క ప్రామాణిక అనుభూతిని అందించడమే గాక, ఉత్సాహభరితమైన ప్రశంసలను



అందుకుంది. నందిని రమణి విజ్ఞానదాయమైన సంభాషణకు లలిత, ప్రదర్శన కళల విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. ఆమె పర్యటన, భారతదేశపు కాలాతీత శాస్త్రీయ నృత్య వారసత్వం పట్ల, సమకాలీన సమాజంలో దాని నిరంతర ప్రాముఖ్యత పట్ల విద్యార్థులలో లోతైన అవగాహనను పెంపొందించడానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొంది.

# కాలనీ రోడ్ల సమస్యపై ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన 5వ తరగతి విద్యార్థినీ శ్రీదేవిక

## - నేనూ కలెక్టర్ అవుతాను అని చెప్పిన చిన్నారిని అభినందించిన సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్



**భైంసా జూలై 27: మీడియా టుడే జిల్లా ప్రతినిది** :వయసు చిన్నదైనా సామాజిక బాధ్యత పెద్దదిగా ఉండొచ్చని భైంసాకు చెందిన 5వ తరగతి విద్యార్థిని శ్రీదేవిక నిరూపించింది. భైంసాలోని న్యూ సంతోషిమాత కాలనీలో నివసిస్తున్న శ్రీదేవిక, వర్షాల కారణంగా తమ కాలనీలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లింది.తన తండ్రి ముద్దం విక్రమ్ ప్రోత్సాహంతో కాలనీ సమస్యలను లేఖ రూపంలో రాసుకున్న శ్రీదేవిక, సోమవారం భైంసాలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేసింది.చిన్నారి వినతిని స్వీకరించిన సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ వెంటనే స్పందించి, న్యూ సంతోషిమాత కాలనీలోని రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఇంత చిన్న వయసులోనే ప్రజా సమస్యపై అవగాహనతో ముందుకు వచ్చిన శ్రీదేవికను సబ్ కలెక్టర్ అభినందించారు. అనంతరం "పెద్దయ్యాక ఏమవ్వాలని ఉంది?" అని ప్రశ్నించగా, "మీలా కలెక్టర్ అవుతాను" అని శ్రీదేవిక సమాధానం ఇచ్చింది. దీంతో సబ్ కలెక్టర్ ఆమెకు "ఆల్ ది బెస్ట్" చెబుతూ అభినందించారు.ఈ ఘటనను చూసిన అధికారులు, ప్రజలు కూడా శ్రీదేవికను ప్రశంసించారు. చిన్నారుల్లో సామాజిక బాధ్యత, ప్రజా సమస్యలపై స్పందించే తత్వం పెంపొందితే సమాజాభివృద్ధికి దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఆగస్టు 3లోపు SIR ఫారాలను తప్పనిసరిగా సమర్పించాలి

## - అమరేందర్ రెడ్డి కంచర్ల విజ్ఞప్తి

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 27 న్యూస్ :**




ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా ూ×= ఫారాన్ని ఇంకా అందుకోని వారు లేదా ఫారం అందుకున్నప్పటికీ సంబంధిత బీఎల్ఓ (దీూ)కు ఇంకా సమర్పించని వారు తప్పనిసరిగా 2026 ఆగస్టు 3లోపు తమ ఫారాలను సమర్పించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 58వ డివిజన్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ అమరేందర్ రెడ్డి కంచర్ల కోరారు.ూ×= ఫారం నింపడంలో, సమర్పించడంలో లేదా ఇతర సందేహాలు, ఇబ్బందులు ఎదురైతే తనను నేరుగా సంప్రదించాలని తెలిపారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. సంప్రదించవలసిన నంబర్:అమరేందర్ రెడ్డి కంచర్లఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్, 58వ డివిజన్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మహేశ్వరం నియోజకవర్గంమొబైల్: 9581277777

మీడియా టుడే
మంగళవారం, జూలై 28, 2026

# దేవాదుల ప్రాజెక్టు పని చేయని మోటార్‌ను త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలి

**నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి.**

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా జులై27(మీడియా టుడే)** దేవాదుల ఎత్తిపోతల పథకంలో మరమ్మతులో ఉన్న పని చేయని మోటార్‌ను అత్యంత వేగంగా మరమ్మతులు పూర్తి చేసి తిరిగి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వర్షపాతం పరిస్థితులు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టులో కొనసాగుతున్న నీటి ఎత్తిపోతల ప్రక్రియ, మోటార్ల పనితీరు, మరమ్మతులో ఉన్న మోటార్ పురోగతి, నీటి సరఫరా పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరాలు తెలియజేస్తూ ప్రస్తుతం తొమ్మిది మోటార్లు 24 గంటలపాటు నిరంతరాయంగా నీటిని ఎత్తిపోస్తున్నాయని తెలిపారు. మరమ్మతులో ఉన్న మరో మోటార్‌ను మేఘా సంస్థ సాంకేతిక నిపుణులు పరిశీలిస్తున్నారని, మెకానికల్ సీల్ వద్ద తలెత్తిన లోపాన్ని గుర్తించి మరమ్మతులు చేపడుతున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెకానికల్ సీల్‌ను పూర్తిగా తెరిచి లోపాన్ని ఖచ్చితంగా గుర్తించి, తలెత్తిన సమస్యను వేగవంతంగా పరిష్కరించి మోటార్‌ను త్వరితగతిన పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత శాఖ అధికారులతో పాటు ఏజెన్సీ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు.రానున్న రోజుల వర్షపాతం, నీటి లభ్యత,త్రాగు,సాగునీటి అవసరాలను పరిగణనలోకి తీసుకుని నీటి వినియోగంపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ రామ్మోహన్, డి ఈ శరత్, ఏ ఈ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విజ్డం విద్యార్థులు



**రాయికల్ : మీడియా టుడే:జూలై 27:** తెలంగాణ రాష్ట్ర నేషనల్ జావేలిన్ డే సెలబ్రేషన్స్ మరియు మొదటి తెలంగాణ కిడ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద మినీ స్టేడియం జగిత్యాలలో తేదీ 24/07/26 శుక్రవారం రోజు నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో విస్డం హైస్కూల్ రాయికల్ కు చెందిన క్రీడాకారులు ఖ/6 విభాగంలో పెద్దిరెడ్డి ఆరుష్ 60 మీ రన్నింగ్ గోల్డ్ మెడల్, స్టాండింగ్ లాంగ్ జంప్ లో సిల్వర్,150 మీ పరుగులో బ్రాంజ్ మెడల్,చొప్పరి రిహాన్ 60 మీ రన్నింగ్ లో సిల్వర్ మెడల్, మరియు ఖ/8 విభాగం స్టాండింగ్ లాంగ్ జంప్ లో సింగినేని దేవాన్ష్ సిల్వర్ మెడల్,200 మీ రన్నింగ్ లో మ్యానం సాయిచరణ్ బ్రాంజ్ మెడల్, ఖ/10 విభాగంలో తురగ స్వాద్వి స్టాండింగ్ లాంగ్ జంప్ లో గోల్డ్ మెడల్, 300 మీ రన్నింగ్ లో సిల్వర్ మెడల్, ఖ/12 విభాగంలో కోమటిరెడ్డి నివేదిత 400 మీ రన్నింగ్ లో బ్రాంజ్ మెడల్ సాధించారు.గోల్డ్ మెడల్ సాధించిన తురగ స్వాద్వి, పెద్దిరెడ్డి ఆరుష్ లు ఆగష్టు 7 వ తేదీన జె. ఎన్ స్టేడియం హన్మకొండ లో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు.ఇంతటి ఘన విజయాలు నమోదు చేసిన విద్యార్థులను విస్డం హై స్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మెడల్స్ తో అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి, పీఈటీలు రవిష్ రెడ్డి సునీత తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం జీవితం నేటి తరం యువతకు స్ఫూర్తిదాయకం

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరులో ఘనంగా మిస్సైల్ మాన్ అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలు**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 27 :** అత్యంత సామాన్య కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి.. భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి చేపట్టడంతో పాటు రక్షణ రంగంలో మిస్సైల్ మెన్ గా గుర్తింపు పొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటితరం యువతకు స్ఫూర్తిదాయకమని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో గల అబ్దుల్ కలాం కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో ప్రత్యేకంగా కేజీ టు పీజీ విద్యా ప్రాంగణంలోనే ఆయన కాంస్య విగ్రహాన్ని సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతిరోజు ఆయన విగ్రహాన్ని చూసినప్పుడల్లా ప్రతి విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలను తరిమికొట్టాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి లోకంపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, అశోక్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటేపల్లి, తండా, బొల్లాకపల్లి ఉపకేంద్రాల్లో హెల్త్ క్యాంపులు





**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 27:** పిట్లం మండల సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కాటేపల్లి, తండా, బొల్లక్పల్లి ఉపకేంద్రాల్లో హెల్త్ క్యాంప్ కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రభుత్వ ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి డా. అర్జున్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్ తదితర ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. అవసరమైన వారికి ఉచిత వైద్య సలహాలు అందించడంతో పాటు మందులు పంపిణీ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, వృద్ధుల ఆరోగ్య పరిస్థితులను ప్రత్యేకంగా పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడం, చిన్నపాటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య బృందం సూచించింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను చేరవేయడం, వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించడమే ఈ హెల్త్ క్యాంపుల ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యశోధ, ఎంఎల్‌హెచ్‌పీ హరికృష్ణ, తేజ, ఆర్‌బీఎస్‌కే ఏఎన్ఎం లు సద్గుణ, అంజలి, స్వరూప,ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పిట్లంలో ప్రజావాణికి అధికారుల గైర్హాజరు

## ఎంఆర్ఓ, ఎంపీడీఓ తప్ప ఎవరూ రాలే..!



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 27** : ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి పిట్లంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి వెలుగుచూసింది. మండల కేంద్రంలో జరిగిన ప్రజావాణికి తహసీల్దార్ (ఎంఆర్ఓ), ఎంపీడీఓ మినహా ఇతర శాఖల అధికారులు హాజరుకాకపోవడంతో ఫిర్యాదులు తీసుకుని వచ్చిన ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల నుంచి సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలు సంబంధిత శాఖల అధికారులు లేకపోవడంతో తమ వినతులను సమర్పించలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజావాణి ఉద్దేశం ప్రజల సమస్యలను ఒకేచోట పరిష్కరించడం అయినప్పటికీ, అధికారులు గైర్హాజరు కావడంతో కార్యక్రమం ఆశించిన స్థాయిలో జరగలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పట్ల అధికారులు బాధ్యతగా వ్యవహరించి, ప్రజావాణికి తప్పనిసరిగా హాజరై ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నీరు నిల్వ తొలగింపు

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 27**

పిట్లం మండలంలోని చిన్న కొడంగల్ అంబేద్కర్ విగ్రహం వద్ద పరిసర ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండటంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ వెంటనే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి నీరు నిల్వను తొలగించే పనులు చేపట్టి, వర్షపు నీరు సులభంగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో ఎక్కడైనా వర్షపు నీరు నిల్వ ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, మహిపాల్ పాల్గొని పనులను పర్యవేక్షించడంతో పాటు సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు.




# ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**కుటుంబ సభ్యులతో కలిసి ఎన్యూమరేషన్ ఫారం సమర్పణ**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 27 :** పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో నింపి సంబంధిత ఎన్నికల అధికారులకు అందచేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే.



**మీడియా టుడే నాగర్కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 27):** నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని 7వ వార్డులో సోమవారం మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, పరిశుభ్రత, హాజరు, ప్రీ–స్కూల్ విద్యా కార్యక్రమాల అమలు తీరును పరిశీలించి, చిన్నారులకు నాణ్యమైన సేవలు అందేలా అధికారులు, అంగన్‌వాడీ సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావును మర్యాదపూర్వకంగా కలిసిన ములుగు సీపీఓ ఇన్‌చార్జి బి. జవహర్‌లాల్



**ములుగు జిల్లా జులై27(మీడియా టుడే)** సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావును ములుగు జిల్లా సీపీఓ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ డైరెక్టర్ బి. జవహర్‌లాల్ కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ లాల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా జులై27(మీడియా టుడే)** ప్రజావాణి కార్యక్రమంలో అర్జిదారులు అందించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తులు రాగా, వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 10, పెన్షన్లకు 10, భూ సమస్యలు 16 ఇతర శాఖలకు సంబంధించినవి 13, దరఖాస్తులు అందాయి.ప్రజల సమస్యల దరఖాస్తులను నేరుగా జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి దరఖాస్తులకు అధికారులు ప్రాధాన్యత ఇచ్చి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రెవెన్యూ, స్థానిక సంస్థలు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డి ఆర్ ఓ రవి కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేర బస్తీ నీటి సమస్య పరిష్కారానికి మరో ముందడుగు, ఎన్ నర్సింగ్ గౌడ్ సొంత నిధులతో బోర్ పనులు ప్రారంభం



**రామచంద్రాపురం ప్రతినిధి, మీడియా టు డే, జులై 27 :** వడ్డేర బస్తీ ప్రజలతో సమావేశమైన సందర్భంగా వారి నీటి సమస్యను తెలుసుకున్న రామచంద్రాపురం 268వ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఎన్. నర్సింగ్ గౌడ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సోమవారం సొంత నిధులతో బోర్‌వెల్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వడ్డేర సంఘం సభ్యులతో కలిసి బోర్‌వెల్ విజయవంతంగా నీరు అందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించి, బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న ఎన్. నర్సింగ్ గౌడ్ సేవాభావానికి వడ్డేర బస్తీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. తమకు నీటి కష్టం తీరిందని బస్తీ వాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తివాసులు పాల్గొన్నారు.

# రేపు శాఖాంబరిగా దర్శనం ఇవ్వనున్న శ్రీ మహాలక్ష్మి

**- గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు**

**- ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్**



**మంథని ,జూలై 27 (మీడియా టుడే):**
ఆషాడశుద్ధ పౌర్ణమి ( గురు పౌర్ణమి ) పర్వదినమును పురస్కరించుకొని బుధవారం మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో "శాఖాంబరి" ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు. ఉదయం 4 గంటలకు అమ్మవారికి అభిషేకం, 6 గంటలకు అర్చన అనంతరము శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని శాఖాంబరిగా అలంకరించిన అనంతరం ఉదయం 9:30 గంటలకు అమ్మవారు శాఖాంబరిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. ఆలయంలో నిర్వహించనున్న శ్రీ లలితా సహస్రనామ పారాయణం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల రీ-వెరిఫికేషన్ చేపట్టాలని పిడికి వినతిపత్రం అందజేత



తానూర్ మండలం ఝరి -బి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల రీ-వెరిఫికేషన్ చేపట్టాలని కమిటీ సభ్యుడు గైక్వాడ్ సాయినాథ్ సోమవారం పిడి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు, గతంలో సర్వేలో సాంకేతిక లోపాల వల్ల పెంకుటిల్లు ఉన్న అర్హులకు ఆన్‌లైన్‌లో స్లాబ్ ఉన్నట్లు నమోదై ప్రొసీడింగ్స్ ఆగాయని తెలిపారు, స్పందించిన పిడి, రెండు రోజుల్లో స్పెషల్ ఆఫీసర్‌తో రీ-సర్వే చేయించి అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి ధన్వంతరి అవార్డు అందుకున్న పిట్లం ప్రభు ల్యాబ్



**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జులై 27**
పట్టణానికి చెందిన ప్రభు ల్యాబ్ నిర్వాహకులు వెంకట రమణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక ధన్వంతరి అవార్డును అందుకున్నారు. ఉత్తమ ల్యాబ్ సేవల విభాగంలో ఈ అవార్డు ఆయనకు ప్రదానం చేయడం విశేషం.నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని నారాయణగూడ సర్దార్ వల్లభభాయ్ పటేల్ హాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ వైద్య సేవల పురస్కారాల కార్యక్రమంలో వెంకట రమణ గౌడ్‌కు ఈ అవార్డు అందజేశారు.ఈ అవార్డుతో పిట్లం ప్రాంతానికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వెంకట రమణ గౌడ్‌కు పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# మాజీ సర్పంచ్ విజయ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



**కుబీర్, జూలై 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:**
కుబీర్ మండలం సిరిపెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విజయ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కోల్పోవద్దని ఓదార్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శంకర్ చౌవాన్, మాజీ జడ్పీటీసీ సంజయ్, ఏఎంసీ బైంసా వైస్ చైర్మన్ ఎం.డి. ఫరూక్ అహ్మద్, మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న, సర్పంచ్ బాలాజీ, ఆడే హీరాలాల్, జాదవ్ మోహన్, రాథోడ్ రఘునాథ్, ఆడే రతన్, వికాస్, ఏఎంసీ డైరెక్టర్ రాజాసింగ్, సర్పంచ్ బిక్కూలాల్, సర్పంచ్ శంకర్, జాదవ్ ప్రకాష్, నాయక్ చౌహాన్, గోపాల్ బాబురావు, సర్పంచ్ రంగారావు, సాహెబ్‌రావు, నాయక్ జాదవ్ ప్రేమ్‌సింగ్, దిలీప్, సర్పంచ్ సంజు, ముజ్జు ఖాన్, రమేష్ రాథోడ్, ఆత్మారామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజావాణితోపాటు, సీఎం ప్రజావాణి అర్జీలను ప్రాధాన్యతగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి జిల్లా జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 27**
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించి ఫిర్యాదుదారునికి సమాచారమివ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు ఇచ్చారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి అట్టి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి నుంచి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను సైతం సత్వరమే పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 2 దరఖాస్తులు వచ్చాయి. నేటి ప్రజావాణిలో జెడ్పి సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, శిక్షణ ఉప కలెక్టర్లు మేదం శ్రావ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే కలెక్టర్ స్పందన

**చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**

**నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ కు హెచ్చరిక**

**శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచన**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 27**
సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సిరిసిల్ల మున్సిపల్ పరిధి చిన్న బోనాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులు, ఇతర సమస్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు వచ్చిన అరగంటలోనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నేరుగా డైనింగ్ హాల్ కి వెళ్లి విద్యార్థులు భోజనం చేస్తుండగా, వారితో మాట్లాడారు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? నాణ్యతా ఎలా ఉంది? అని ఆరా తీశారు. బియ్యం, పప్పులు, కోడిగుడ్లు, నూనె ఇతర ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. అక్కడి నుంచి విద్యార్థుల వసతి గదులకు వెళ్లి.. టాయిలెట్లు పరిశీలించారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

**వెంటనే సమస్యలు పరిష్కరించాలి**

విద్యాలయంలో నీటి సరఫరాలో ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా ను పిలిపించి.. జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని వేములవాడ మహాత్మ జ్యోతి బాపూలే బాలుర గురుకుల రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇటీవల తనిఖీ చేసి.. నిర్వహణలో లోపాలను గుర్తించారు. విచారణ నివేదిక ఆధారంగా ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.విద్యార్థులు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా



చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రతి పాఠ్యాంశం కీలకమని ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వసతులను సద్వినియోగం చేసుకొని.. విద్యలో రాణించాలని ఆకాంక్షించారు ప్రతి విద్యార్థి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవగాహనతో ఉండాలని స్పష్టం చేశారు.

# పోలీసు శాఖలో కృత్రిమ మేధస్సు సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై శిక్షణ

**- ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 27 :**
ఆధునిక సాంకేతికతతో నేర నియంత్రణ, దర్యాప్తులో మరింత సామర్థ్యం పెంపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ పిటిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు శాఖ కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు ఏ× డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 2018, 2020 మరియు 2024 బ్యాచ్‌లకు చెందిన కానిస్టేబుళ్లకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మూడు కమిషనరేట్లు నిజామాబాదు, కరీంనగర్, సిద్దిపేట ఆరు జిల్లాలకు ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, ఆసిఫాబాద్ చెందిన పోలీసు సిబ్బందికి మొత్తం 11 దశల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ప్రతి దశలో 80 మంది కానిస్టేబుళ్లు పాల్గొంటారని, ప్రతి బ్యాచ్‌కు ఐదు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నట్లు వివరించారు.శిక్షణలో భాగంగా ఏ× ఆధారిత పోలీసింగ్, డిజిటల్ సాక్ష్యాల నిర్వహణ, సైబర్ నేరాల గుర్తింపు మరియు నివారణ, స్మార్ట్ సర్వైలెన్స్ వ్యవస్థలు, దర్యాప్తులో సాంకేతిక వినియోగం, డేటా విశ్లేషణ, నైతిక విలువలు, గోప్యతా నిబంధనలు, చట్టపరమైన అంశాలపై నిపుణులచే ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.పోలీసు సిబ్బంది సాంకేతికంగా మరింత నైపుణ్యం సాధించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుం

# ఆర్‌ఓబి పనులు మరింత స్పీడప్ చేయండి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 27 :**
కరీంనగర్-చొప్పదండి ప్రధాన రహదారిపై తీగలగుట్టపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆర్‌ఓబి పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్‌ఓబి నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతి, ఇప్పటికే పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులపై ఆర్ అండ్ బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు నాలుగు వైపులా నిర్మించాల్సిన సర్వీస్ రోడ్లు, భూసేకరణ ప్రక్రియ, డ్రైనేజీ, ఇతర అనుబంధ పనుల పురోగతిపై ఆరా తీశారు. పనులు వేగంగా సాగేందుకు అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని అధికారులకు సూచించారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించాలని, పనుల నాణ్యతలో రాజీ పడొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ట్రాఫిక్ నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని, నిర్మాణ ప్రాంతంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. సర్వీస్ రోడ్ల నిర్మాణం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, వాటి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందుకు సంబంధించిన రెవెన్యూ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.ఆర్‌ఓబి పూర్తయితే కరీంనగర్-చొప్పదండి మార్గంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు రైల్వే గేటు వద్ద ఏర్పడే నిరీక్షణకు ముగింపు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పనులను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. నిర్మాణ పనుల



అమలులో ఎదురయ్యే సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించిన కలెక్టర్, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, డీఈ కిరణ్, ఏఈ మధు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 162 దరఖాస్తుల రాక

**అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 27**
ప్రజావాణికి 162 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.



మొత్తం 162 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందించి.. పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

**ఆర్డీఓ కార్యాలయాల్లో..**

సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 7 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 1 దరఖాస్తు రాగా, సంబంధిత శాఖ అధికారికి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ వివాదాలకు కోర్టు ద్వారానే శాశ్వత పరిష్కారం

### జిల్లా ఎస్పీ - సునిత రెడ్డి, ఐపీఎస్




**జిల్లా మీడియా 27**

భూ వివాదాల్లో చట్టాన్ని గౌరవించి కోర్టును ఆశ్రయించాలి ఎస్పీ భూ వివాదాల పేరుతో బెదిరింపులు, దౌర్జన్యాలు, మోసాలకు పాల్పడితే కఠిన చర్యలుప్రజావాణిలో 25 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ ప్రజలకు సత్వర, పారదర్శక, న్యాయబద్ధ సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా 25 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా భూ వివాదాలు సివిల్ స్వభావం కలిగినవని, వాటికి శాశ్వత పరిష్కారం కోర్టు ద్వారానే సాధ్యమని స్పష్టం చేసిన ఎస్పీ, భూ వివాదాల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, బెదిరింపులు, దౌర్జన్యాలు లేదా మోసాలకు పాల్పడితే పోలీసుశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, వేగవంతమైన స్పందనతో పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు.ప్రజల భద్రత, న్యాయం మా ప్రధాన కర్తవ్యమని ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, న్యాయం లక్ష్యంగా పోలీసుశాఖ ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 25 ఫిర్యాదుల్లో 18 - భూతగాదాల ఫిర్యాదులు01 - భార్యభర్తల పిర్యాదులు06 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి

## ఫారెస్ట్ అనుమతుల మంజూరుకు జిల్లా అటవీ అధికారికి కృతజ్ఞతలు



**చౌడాపూర్, మీడియా టుడే, జూలై 27:-**

పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారి చొరవతో కొత్తపల్లి--కన్మన్ కల్వ రోడ్డు మరియు మల్కాపూర్--వీరాపూర్ రహదారుల నిర్మాణానికి అవసరమైన ఫారెస్ట్ పర్మిషన్ మంజూరు చేసిన జిల్లా అటవీ శాఖ (డిస్ట్రిక్ట్ ఫారెస్ట్) అధికారి శ్రీ విశాల్ బాటుల గారిని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు అటవీ శాఖ అధికారులు అందించిన సహకారాన్ని అభినందిస్తూ, ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో రహదారి నిర్మాణ పనులకు అటవీ అనుమతులు లభించడం హర్షణీయమని పేర్కొన్నారు. రహదారి పనులు త్వరితగతిన పూర్తై ప్రజలకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఉమేష్ కుమార్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. చంద్రశేఖర్, ఉమ్మడి కుల్కచర్ల ౹ాౠజూ వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కొత్తపల్లి సర్పంచ్ రఘు మన్యం, మల్కాపూర్ రామాంజనేయులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్, మరికల్ సత్యకుమార్, కన్మన్కల్వ రాజు, ౹ాౠజూ డైరెక్టర్ చెన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డా. రాధా మోహన్ మేకల

### హబ్సిగూడలో నియామక పత్రం అందజేత

### మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానన్న డా. రాధా మోహన్




**ఉప్పల్, జూలై 27 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డా. రాధా మోహన్ మేకలను నియమించినట్లు సంస్థ చైర్‌పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి తెలిపారు. హబ్సిగూడలోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డా. రాధా మోహన్ మేకల మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్‌పర్సన్ డా. వ్యాసభట్ శ్రీవాణి చౌదరికి, తన నియామకానికి కృషి చేసిన తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. సత్యనారాయణ దేవరకొండకు కృతజ్ఞతలు తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తానని, హక్కుల ఉల్లంఘనకు గురైన బాధితులకు అండగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా మానవ హక్కులు భంగం కలిగితే తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తరఫున వెంటనే స్పందిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొని డా. రాధా మోహన్ మేకలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వనపర్తి మండలం చిన గుంటపల్లి పల్లి గ్రామంలో

## కాంగ్రెస్ బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరికలు



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 27**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో కండువాలు కప్పి పాత, కొత్త నాయకుల సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు. ఈరోజు సోమవారం వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిలి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి కోసం పాత, కొత్త నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ లక్ష్యమని, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో గడ్డం బాలయ్య, పానుగంటి బాలకృష్ణ, దండు శ్రీరాములయ్య, పానుగంటి శేఖర్, పానుగంటి సురేందర్, కావలి కాసిం, ఎండి నసీర్, ఎం. శివ, కావలి మన్నెంకొండ, ఏ. కురుమూర్తి, అరకటం అంజి, అరకటం ప్రహ్లాద్, అరకటం రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, గులం ఖాదర్ ఉంగ్లం తిరుమల్, బండారు కృష్ణ, నరసింహ నీల సామి, జోహేబ్ హుస్సేన్, ఆరిఫ్, సయ్యద్ జమీల్, పాషా, చిట్యాల రాము, గంధం విజయ్, శివ గౌడ్, తోట శీను, పానుగంటి రాము, ధర్మశాస్త్రి, భగవంతు యాదవ్, మైకెల్, పుల్లయ్య, బాలయ్య, పి. రాము, రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అంజి, సత్యంచారి, షంషుద్దీన్, విష్ణుగౌడ్, రమేష్ నాయక్, స్వామి, జి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూల నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు

### శాఖంబరి అలంకారంలో అమ్మవారి దర్శనం- భక్తులచే అమ్మవారికి ఆషాడసారి సమర్పణ.

**జగిత్యాల మీడియా టుడే- జూలై 27**

జగిత్యాల జిల్లా నూకపెల్లి గ్రామంలోని శ్రీ సరస్వతి దేవి ఆలయంలో సోమవారం మూల నక్షత్రం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వరుణుడి కటాక్షంతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ భక్తులు విశేషంగా ప్రార్థనలు చేశారు. ఆలయంలోని శివలింగానికి జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో రైతులకు మేలు జరగాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురవాలని భక్తులు వేడుకున్నారు.ఆషాఢ సారె సమర్పణఆషాఢ మాసం సందర్భంగా భక్తులు అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ, గాజులు, పుష్పాలు, పండ్లు, చలిమిడి తదితర సుమంగళ ద్రవ్యాలతో సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు.శాకాంబరి అలంకరణలో అమ్మవారి దర్శనం ఈ సందర్భంగా అమ్మవారు శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, ధాన్యాలతో అమ్మవారిని అత్యంత వైభవంగా అలంకరించగా, ఈ విశిష్ట అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ఆలయ పూజారులు మాట్లాడుతూ శాకాంబరి దేవి ప్రకృతి సంపదకు, అన్నపూర్ణ తత్వానికి ప్రతీక అని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుతూ ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో ఈ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.కార్యక్రమంలో భాగంగా భక్తులచే ప్రత్యేక హోమం నిర్వహించి, అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కేతరాజు లక్ష్మీ నరసింహ శర్మ, ఆలయ కార్యదర్శి బండారు వేణుగోపాల్, ఆలయ కమిటీ సభ్యులు బోనగిరి సురేష్, గంప రాములు, చకినం ప్రసాద్, ఏన్నాకుల శ్రీకాంత్, ఎన్నమనేని కృష్ణారావు, బాపురెడ్డి, ఎలిమిల్ల సత్తయ్య,






చందు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హృదయాలను కదిలించిన పోలీసు స్నేహబంధం

### - దివంగత కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1.49 లక్షల ఆర్థిక సాయం.



**భద్రాద్రి కొత్తగూడెం,జూన్ 5(మీడియా టుడే):**

పోలీసు విధుల్లోనే కాదు.. ఆపదలో ఉన్న తోటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడంలోనూ తమ మానవత్వాన్ని చాటుకున్నారు 2007 బ్యాచ్ ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసులు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఆర్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టేకులపల్లి మండలం కుంటల గ్రామానికి చెందిన తొలెం నాగేశ్వరరావు కుటుంబానికి రూ. 1,49,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు .నాగేశ్వరరావు మరణవార్త తెలుసుకున్న వెంటనే 2007 బ్యాచ్‌కు చెందిన సహచరులు స్పందించి, తమ బ్యాచ్ సభ్యుల నుంచి విరాళాలు సేకరించి మృతుని కుటుంబానికి నేరుగా అందించారు. ఆపదలో కుటుంబానికి తాము అండగా ఉంటామనే భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సహచరులు మాట్లాడుతూ, నాగేశ్వరరావు కర్తవ్యనిష్ఠ కలిగిన పోలీసు సిబ్బందిగా, మంచి వ్యక్తిగా అందరి అభిమానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ఆయన అకాల మరణం తమందరికీ తీరని లోటని, ఆయనను తిరిగి తీసుకురాలేకపోయినా కుటుంబానికి తామున్నామనే ధైర్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.తోటి ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకొచ్చిన 2007 బ్యాచ్ పోలీసుల మానవత్వాన్ని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, స్థానిక ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో 2007 బ్యాచ్ సభ్యులు ఎం. చంద్రశేఖర్, శామ్, లక్ష్మణ్ స్వామి, వెంకటేశ్వర్లు, రామారావు, రమేష్, గోపాల్, శేఖర్‌లతో పాటు సూర్యాపేట జిల్లా నుంచి ప్రత్యేకంగా వచ్చిన కే. నాగరాజు, టీ. మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో ఎమ్మార్పీఎస్ , ఎం ఎస్ పి , అనుబంధ సంఘాల నూతన నిర్మాణంపై జిల్లా సదస్సు



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జూలై 27**

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ఎంఆర్పీఎస్ , ఎంఎస్పీ అనుబంధ సంఘాల నూతన నిర్మాణం కోసం జిల్లా స్థాయి సదస్సు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇంచార్జిలు ఆడెపు నాగార్జున మాదిగ, మద్దిలేటి మాదిగల అధ్యక్షతన జరిగినలో ఈ సదస్సులో జిల్లా, నియోజకవర్గ, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సులో నాయకులు మాట్లాడుతూ, మాదిగ జాతి హక్కుల సాధనలో ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అనురక్తితో పనిచేయాల్సి ఉన్నదని ప్రశ్నించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాలని, ప్రతి గ్రామంలో బలమైన కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టమైన ఆదేశాలు వెల్లడించారు.ఈ సమావేశంలో సామాజిక న్యాయం, ఎస్సీ వర్గీకరణ పరిపూర్ణంగా అమలు చేయించేలా పర్యవేక్షణ, మాదిగల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణను ప్రాధాన్యంగా తీసుకోవడం, యువతకు ఉద్యమంలో కీలక స్థానం కేటాయించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సంస్థ బలోపేతమే ఉద్యమ విజయం కోసం బలమైన పునాది అని.అంతేకాకుండా జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో త్వరితగతిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి మరియు అనుబంధ సంఘాల కమిటీలను పూర్తి చేసుకుని, గ్రామ స్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత విస్తరింపజేయాలని నిర్ణయించారు. సదస్సు విజయవంతం కావడంలో జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు, మహిళా నేతలు, యువజన ప్రతినిధులు మరియు కార్యకర్తలు మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సర్వీసు నిర్వాహకులు హాజరయ్యారు. సదస్సు ఉత్సాహకర వాతావరణంలో సాగి, సంస్థ నూతన ప్రణాళికలు చేపట్టే తీర్మానం తీసుకొని ముగిసింది.

## కాంట్రాక్ట్ అధ్యాపకుడి మృతి పై సంతాప సభ

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 27 :**



కాకతీయ వర్సిటీలో పని చేస్తున్న కామర్స్ అధ్యాపకుడు డాక్టర్ ఓ రవీందర్ హఠాత్తుగా గుండెపోటుతో చనిపోయిన కారణంగా ఆయన స్మరించుకుంటూ సంతాప సమావేశం శాతవాహన విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాలలోకాంటాక్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మనోజ్ కుమార్, జనరల్ సెక్రెటరీ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రవీందర్ సేవలను స్మరించుకుంటూ, వారి మృతి విద్యాలోకానికి తీరని లోటు అని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కాంటాక్ట్ అధ్యాపకులు అందరూ కూడా రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ వారి ఆత్మ శాంతి కొరకు ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ మనోజ్ కుమార్,జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్ రెడ్డి, డాక్టర్ కే రాజు, డాక్టర్ బి నరేష్, డాక్టర్ బి పరుశరాం,డాక్టర్ అజయ్, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ జోసెఫ్ రాజు, డాక్టర్ ప్రసాద్ ఇతర కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి స్కూల్లో ఘనంగా మెహందీ ఫెస్ట్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే, జూలై 27 :**




ఇల్లంతకుంట: శ్రీ వాణి స్కూల్‌లో సోమవారం మెహందీ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని అందమైన మెహందీ డిజైన్లతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి స్కూల్ డైరెక్టర్ గణగోని శ్రీకాంత్, ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణ హాజరై పాల్గొన్న వారిని అభినందించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిల్ప, సుష్మ, మౌనిక, రేష్మ, స్వర్ణ, స్వప్న, రవళి, రేణుక, బాబు, శ్రీనివాస్, కరుణ, శ్రీలత, కవిత, ప్రతిభ, ఆకాంక్ష, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గిరిజన మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి: ఐటీడీఏ ఏపీఓ డేవిడ్ రాజ్

**- ఇప్పపువ్వుతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై ప్రశంసలు**

**- గిరిజన దర్బార్‌లో ఉత్పత్తుల విక్రయాలకు మరింత ప్రోత్సాహం.**



**భద్రాచలం, జూలై 27(మీడియా టుడే):**
ఆదివాసి గిరిజన మహిళలు స్వశక్తితో చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పి ఆర్థికంగా ఎదగడంతో పాటు మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ సూచించారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో భద్రాచలం లంబాడి కాలనీకి చెందిన ఓం శక్తి జాయింట్ లయబిలిటీ గ్రూప్ (జీ+) మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్‌ను ఆయన సందర్శించారు. ఇప్పపువ్వుతో తయారు చేసిన లడ్డూ, బర్ఫీ, ఇప్పనూనె, టీ పొడి, పచ్చళ్లు, రాగి జావ, జొన్న జావ తదితర పోషకాహార ఉత్పత్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ, స్థానిక అటవీ ఉత్పత్తులకు విలువ జోడించి మార్కెట్‌కు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇప్పపువ్వుతో మరిన్ని వినూత్న ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్‌ను విస్తరించుకుంటే చిన్నతరహా పరిశ్రమలు మరింత లాభదాయకంగా మారుతాయని సూచించారు.మహిళలు తయారు చేసిన ఆహార పదార్థాలను రుచి చూసిన ఆయన, ప్రతి వారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించే గిరిజన దర్బార్ సందర్భంగా అధికారులకు ఈ ఉత్పత్తులను అందుబాటులో ఉంచేలా సహకరిస్తానని హామీ ఇచ్చారు.గిరిజన మహిళల స్వయం ఉపాధి, పోషకాహార ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్‌కు ఐటీడీఏ నిరంతరం ప్రోత్సాహం అందిస్తుందని ఆయన తెలిపారు.

# ప్యారమూర్‌లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నిర్మల్ : సారంగాపూర్ (మీడియా టుడే) జూలై 27,2026**




సారంగాపూర్ మండలం ప్యారమూర్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు ఉచిత మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాకునూరి వరలక్ష్మి సాయన్న, గ్రామ కార్యదర్శి మహేందర్ సింగ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని సూచించారు.

# కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ నిర్వహణ

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :**
**మీడియా టుడే , జూలై 27 :**



కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్‌లోని ప్రభుత్వ రామ్‌నగర్ ఉన్నత పాఠశాలలో 'కార్గిల్ విజయ్ దివస్' ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్ (49వ డివిజన్), కర్రె పద్మ అనిల్ (48వ డివిజన్), గజ శివరామ్ (47వ డివిజన్) లతో పాటు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా క్లబ్ సభ్యులు: కార్గిల్ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం దేశానికి విశేష సేవలందించిన కార్గిల్ యుద్ధ మాజీ సైనికులను సన్మానించారు.తదుపరి మేయర్ మరియు కార్పొరేటర్లను ఘనంగా సత్కరించారు.అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ౡ "ప్లాస్టిక్‌ను వద్దు అందాం" (ఘ్రుం చీశ్ శ్రీ ౢాశ్రీఖర్‌ఱఎ) అనే సందేశంతో కూడిన పర్యావరణ హితమైన వస్త్ర సంచులను పంపిణీ చేశారు.ౡ దేశభక్తి, జాతీయ సమైక్యత మరియు పర్యావరణ బాధ్యతపై ప్రసంగాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్, ముక్క శరత్ కృష్ణ, బట్టు వినోద్, మెతుకు కృష్ణ చైతన్య, కామటాల రామ్ మోహన్, సింగమరాజు, పాత నాగేశ్ మరియు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.దేశ వీరులకు నివాళులు అర్పిస్తూనే, యువతలో దేశభక్తి, పర్యావరణ స్పృహ మరియు సామాజిక సేవా భావాన్ని పెంపొందించేలా అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అతిథులు క్లబ్ సభ్యులను అభినందించారు.

# మేరా యువ భారత్, ఖమ్మం ఆధ్వర్యంలో "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్"

**ఎం. వెంకట్ రాంబాబు, జిల్లా యువ అధికారి,మేరా యువ భారత్.**

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**




భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో తేదీ:29-07-2026 రోజు జిల్లాస్థాయిలో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్'అనే అంశం మీద 8 రకాల పోటీలు స్వర్ణ భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో నిర్వహించబడుతాయి. ఈ జిల్లా స్థాయి పోటీలలో 15 నుండి 29 సంవత్సరముల లోపు యువతీ యువకులు పాల్గొనవచ్చును. ఈ కార్యక్రమంలో కవిత్వము, పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, ఉపన్యాస పోటీలు, గ్రూపు డాన్స్, గ్రూప్ సాంగ్, షార్ట్ ఫిలిం లేదా రీల్, స్కిట్ నిర్వహించబడతాయి. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన వారికి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఆసక్తి కలిగిన యువతీ యువకులు డైరెక్టుగా మధ్యాహ్నం 1:15 గంటలకు స్వర్ణభారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో పాల్గొనగలరని తెలియజేయనైనది.

# రైతులకుఅందుబాటులోనాణ్యమైన విత్తనాలు

**మర్కుక్ రైతు వేదికలో విత్తన మేళా**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ములుగు డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ తాండ కనకయ్య గౌడ్**

**ఎల్‌నినో నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటలపై సూచనలు - మండల వ్యవసాయ అధికారి రాము**


మర్కుక్ జూలై 27మీడియా టూ డే

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు నాణ్యమైన ధృవీకరించిన విత్తనాలు అందుబాటులో ఉంచారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలపై మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి రాము రైతులకు అవగాహన కల్పించారు.విత్తన మేళా కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ములుగు డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ తాండ కనకయ్య గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతూ రైతులకు ధృవీకరించిన విత్తనాలనే వాడాలని వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఆత్మ కమిటీ ఛైర్మన్ తాండ కనకయ్య గౌడ్ మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమం లో మర్కుక్ సర్పంచ్ రాణి మల్లేష్, ఇప్పలగూడెం సర్పంచ్ నాగిరెడ్డి, చేబర్తి సర్పంచ్ యాదగిరి, కాశిరెడ్డిపల్లి సర్పంచ్ భాస్కర్, గంగాపూర్-యూసఫ్‌ఖాన్‌పల్లి సర్పంచ్ శ్యామల ప్రవీణ్ ఏఈవోలు పృధ్వి, విష్ణు భాను, శ్రీ, స్థానిక విత్తన డీలర్లు, వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ నిర్వహణ

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**
**మీడియా టుడే , జూలై 27 :**
కరీంనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, కరీంనగర్‌లోని ప్రభుత్వ రామ్‌నగర్ ఉన్నత పాఠశాలలో 'కార్గిల్ విజయ్ దివస్' ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్ (49వ డివిజన్), కర్రె పద్మ అనిల్ (48వ డివిజన్), గజ శివరామ్ (47వ డివిజన్) లతో పాటు కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం సందర్భంగా క్లబ్ సభ్యులు: కార్గిల్ అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం దేశానికి విశేష సేవలందించిన కార్గిల్ యుద్ధ మాజీ సైనికులను సన్మానించారు.తదుపరి మేయర్ మరియు కార్పొరేటర్లను ఘనంగా సత్కరించారు.అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. "ప్లాస్టిక్‌ను వద్దు అందాం" (ఘ్రుం చీశ్ శ్రీ ౢాశ్రీఖర్‌ఱఎ) అనే సందేశంతో కూడిన పర్యావరణ హితమైన వస్త్ర సంచులను పంపిణీ చేశారు.ౡ దేశభక్తి, జాతీయ సమైక్యత మరియు పర్యావరణ బాధ్యతపై ప్రసంగాల ద్వారా విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్, ముక్క శరత్ కృష్ణ, బట్టు వినోద్, మెతుకు కృష్ణ చైతన్య, కామటాల రామ్ మోహన్, సింగమరాజు, పాత నాగేశ్ మరియు ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.దేశ వీరులకు నివాళులు అర్పిస్తూనే, యువతలో దేశభక్తి, పర్యావరణ స్పృహ మరియు సామాజిక సేవా భావాన్ని పెంపొందించేలా అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అతిథులు క్లబ్ సభ్యులను అభినందించారు.



# శ్రీశైలం నిర్వాసితుల గుండెకోత పట్టించుకోని పాలకులు

**నలభై సంవత్సరాల నరకం.. మునిగిన బ్రతుకులు -ఓట్ల కోసం బాసలు.. గెలిచాక కన్నీళ్ల పంట**

**జీఓలు 'కాగితాల'కే పరిమితం.. 2,000 మందికి నెరవేరని హామీలు**

**పెద్దమారూర్ వేదికగా ఉమ్మడి పాలమూరు బాధితుల నిప్పుల వర్షం..!**



**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ జూలై 27**
"కృష్ణమ్మ డ్యామ్ కడితే కదలిచ్చిన ఊళ్లను, తరతరాల నమ్ముకున్న భూములను దేశ శ్రేయస్సు కోసం త్యాగం చేశాం.. కానీ 40 ఏళ్లుగా మా జీవితాలు నీళ్లపాలై నరకంఅనుభవిస్తుంటే, ఈ ఏలే పాలకుల గుండెలు రాయిగా మారాయా..? ఓట్ల కోసం వచ్చి చేతులెత్తి మొక్కి బాసలు చేయడం.. గెలిచాక మా గోడును గాలికొదిలేసి వంచించడం నిత్యకృత్యమైంది. ఇక మీ అబద్ధపు హామీలను నమ్మే ప్రసక్తి లేదు.. మా హక్కుల కోసం ఉద్యమ బాట పడతాం!" --- శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపుతో సర్వస్వం కోల్పోయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నిర్వాసితుల కన్నీటి నిప్పుల వర్షమిది.?వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామంలో సోమవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్, చిన్నంబావి సహా కృష్ణానది పరివాహక ప్రాంతాల ముంపు బాధితుల సమాఖ్య ఆధ్వర్యంలో ఉద్వేగపూరిత ఆవేదన సదస్సు జరిగింది. రాజకీయనాయకుల కల్లబొల్లి మాటలు, అధికారుల తీవ్ర నిర్లక్ష్యంపై నిర్వాసితులు నిప్పులు చెరిగారు.

**ఆశలతోనే చచ్చిన 400 మంది.. ఉసురు తగలకుండా చూడండి..!**

?నాడు దివంగత ఎన్.టి.రామారావు తెచ్చిన జీఓ 98 నుంచి, నిన్నటి జీఓ 68 వరకు అన్నీ కాగితాలకే పరిమితమయ్యాయని బాధితులు మండిపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపు 67 ముంపు గ్రామాల్లోని కుటుంబాలకు ఉద్యోగం రాక, బ్రతుకుదెరువుకు సరైన పరిహారం అందక అష్టకష్టాలు పడుతున్నారు. ఏదో ఒక రోజు న్యాయం జరుగుతుందన్న ఆశతో కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తూనే ఇప్పటికే 400 మందికి పైగా బాధితులు కన్నుమూయడం కన్నా ఘోరం ఏముంటుందని కన్నీటిపర్యంతమయ్యారు. ఇప్పటికీ 2,000 మందికి పైగా నిర్వాసితులు అనాథల్లా అధికారుల చుట్టూతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రులూ మారారు.. మాటలు మారలేదా..?**

ఎన్నికలు రాగానే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి జూపల్లి కృష్ణారావు వంటి సీనియర్ నాయకులంతా వచ్చి ఆదుకుంటామని చెవిలో పువ్వులు పెట్టడం అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ఏడాది కిందట పెంట్లవెల్లి మండలం జటప్రోలుకు విచ్చేసిన స్వయంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి "పాలమూరు బిడ్డగా మీ బాధ నాకు తెలుసు.. ఉద్యోగాలు ఇవ్వలేకపోయినా తగిననష్టపరిహారమైనా ఇప్పించి ఆదుకుంటాం" అని సభాముఖంగా చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఏడాది గడిచినా ఒక్క అడుగు ముందుకు పడకపోవడం బాధితులను తీవ్రంగా వంచించడమేనన్నారు. అధికారులైతే సాంకేతిక సాకులు చెబుతూ ఫైళ్లను పక్కన పడేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఊరూరా నిరసన జ్వాలలు.. తేల్చుకునేందుకు సిద్ధం..!**

ఇక లాలూచీ పడేది లేదని, నాయకులు, అధికారులను బతిమిలాడే రోజులు పోయాయని బాధితులు హెచ్చరించారు. పెద్దమారూర్ సభ వేదికగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామాన్ని ఏకం చేస్తామని, ఓట్ల కోసం వచ్చే నాయకులను గడపగడపనా నిలదీసేందుకు భవిష్యత్తు ఐక్య ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రమత్తు వీడి తమ 40 ఏళ్ల దయనీయ స్థితికి ముగింపు పలకాలని, లేనిపక్షంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# వార్త రాసిన విలేకరికి చంపేస్తానంటూ బెదిరింపులు

**గురుకుల యాజమానిపై కేసు నమోదు- ప్రజా సమస్యలపై వార్త ప్రచురించడమే నేరమా..?**

**- దుర్భాషలు, ప్రాణహాని హెచ్చరికలతో ఫోన్ కాల్.. పోలీసులను ఆశ్రయించిన విలేకరి.**

**- పత్రికా స్వేచ్ఛపై దాడి.. జర్నలిస్టుల భద్రతపై మరోసారి ఆందోళన.**




**మణుగూరు,జూలై 27(మీడియా టుడే):**
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చినందుకు ఓ విలేకరిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, "చంపేస్తా.. నీ పరువు తీస్తా.." అంటూ ప్రాణహాని హెచ్చరికలు చేసిన గురుకుల పాఠశాల యాజమానిపై మణుగూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన జిల్లాలో జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛపై మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది.సమాచారం మేరకు, గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా సంఘాల నాయకులు విడుదల చేసిన పత్రికా ప్రకటనల ఆధారంగా సంబంధిత విలేకరి వార్తలను ప్రచురించారు. పాఠశాల ప్రాంగణంలో పాములు, విష కీటకాలు సంచరిస్తుండటం, వసతి, భద్రతా ఏర్పాట్లలో లోపాలు ఉండటం వల్ల విద్యార్థుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతోందని ఆ ప్రకటనల్లో పేర్కొన్నారు.వార్త ప్రచురితమైన అనంతరం గురుకుల పాఠశాల యాజమాని విలేకరికి ఫోన్ చేసి తీవ్ర స్థాయిలో దుర్భాషలాడినట్లు ఆరోపణలు ఉన్నాయి. "నా పొట్ట కొడతావా.. నిన్ను చంపేస్తా.. సమాజంలో నీ పరువు తీస్తా.." అంటూ బెదిరించినట్లు బాధిత విలేకరి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం, ఇదే వ్యక్తిపై గతంలో కూడా పలువురు విలేకరులను ఇదే తరహాలో బెదిరించిన ఆరోపణలు ఉన్నప్పటికీ, వాటిలో కొన్ని ఘటనలు అధికారిక ఫిర్యాదుల దశకు చేరలేదని తెలుస్తోంది.ఈ ఘటనపై జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వార్తల్లో వాస్తవాలు తప్పుగా ఉన్నాయని భావిస్తే చట్టబద్ధంగా ఖండన ఇవ్వడం,ఆధారాలు సమర్పించడం సరైన మార్గమే తప్ప, విలేకరులను బెదిరించడం ప్రజాస్వామ్య విలువలకు, పత్రికా స్వేచ్ఛకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.స్థానిక జర్నలిస్టులు కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు చట్టపరమైన రక్షణ కల్పించాలని ప్రభుత్వం,పోలీసు అధికారులను కోరుతున్నారు.కేసు నమోదు చేసిన పోలీసులు ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి, అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

## మున్సిపల్ చైర్మన్ ఆకాష్



**కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (మీడియా టుడే ):-**
అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ ఆకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జనకపూర్ పద్మశాలి సంఘానికి మంజూరైన షెడ్డు నిర్మాణ పనులను సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, వైస్ చైర్మన్ అహ్మద్ తో కలసి భూమి పూజ చేశారు. అంతకుముందు మార్కండేయలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి సహకారంతో ఆసిఫాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆకాష్ తెలిపారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చిలువరి వెంకన్న, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జనకాపూర్ సంఘం అధ్యక్షుడు భద్రయ్య, నాయకులు గుండా శ్యామ్, శైలేందర్, మహేష్, శంకర్, రాజన్న, సత్యనారాయణ, రవి, గిరి, శ్రీకాంత్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# చించోలి (బి) గ్రామం లో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ



**నిర్మల్: సారంగాపూర్:( మీడియా టుడే) జూలై 27,2026**
నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామం లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏజీ కళాశాల, ఆదిలాబాద్‌కు చెందిన బీఎస్సీ (అగ్రికల్చర్) నాలుగో సంవత్సరం విద్యార్థినులు సాయి లహరి, ప్రత్యూష, తేజస్విని, శిరీష, అక్షయ జెడ్పీహెచ్ఎస్ చించోలి (బి)లో 'నషా ముక్త్ అభియాన్' (మాదకద్రవ్యాల నిర్మూలన)పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి బి. మహేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. మునీందర్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ కె. అన్నపూర్ణ సహకారం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామ ప్రధాన వీధుల గుండా డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు సందేశాన్ని చేరవేశారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. యువతలో చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

# 1600000/-(పదహారు లక్షల) రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**నిమ్స్ ఈ ఎన్ టి హాస్పిటల్ లో బాధితులకు ఎల్ వో సి చెక్కులను అందజేసిన**

**సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్**

**ఉపసర్పంచ్ అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి**



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జులై 27**
చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరుగ్రామానికి చెందిన వడ్డే శ్రీనివాస్ కుమారుడు విజయ్ కుమార్ కు మరియు కంది మధు కుమారుడు హర్షవర్ధన్ కు ఇద్దరికి వినికిడి లోపం ఉన్నందుకు వినికిడి మిషన్లు ఏర్పాటు చేసేందుకు ఒక్కొక్కరికి 600000/-(ఆరు లక్షల)రూపాయలు ఎల్ ఓ సి లు అందజేశారు. నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వడ్డే గోవుల మద్దిలేట్టి కుమారుడు మహేష్ కు 250000/-(రెండు లక్షల యాభై వేల రూపాయలు)బిమరియుబి కటికె నర్సోజీకి మోకాలి చికిత్స కోసం 150000/-(లక్ష యాభై వేల) రూపాయలుముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ ఓ సి లను బాధితులకు అందజేయడం జరిగింది. స్పందించి ఎల్ వో సి మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి కి మంత్రి కృష్ణారావు కి గ్రామప్రజాప్రతినిధులకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లా నూతన ఎల్డిఎంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాదపూర్వకంగా కలసి**

**మొక్కను అందజేసిన ఎల్డియం నాగరాజు"**



భూపాలపల్లి మీడియా టుడే జూలై 27:
జిల్లా నూతన లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డిఎం)గా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మనుమ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగరాజు కలెక్టర్‌కు మొక్కను అందజేశారు .ఇంతకుముందు ఎల్డిఎంగా విధులు నిర్వహించిన తిరుపతి హైదరాబాద్ ప్రధాన కార్యాల యానికి బదిలీ కావడంతో,ఆయన స్థానంలో నాగరాజును జిల్లాకు ఎల్డిఎంగా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలో బ్యాంకర్ల జిల్లా స్థాయి సమన్వయకమిటీసమావేశాల్లో నిర్ణయించిన లక్ష్యాలను సాధించేందుకుసమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయం, స్వయం ఉపాధి,మహిళా సంఘాలు,చిన్న వ్యాపారాలకు రుణాల పంపిణీపై దృష్టి సారించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల అమలులోబ్యాంకులు సమర్థవంతంగా భాగస్వామ్యం కావాలని,లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ లక్ష్యాల సాధనకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం చిత్రం వేసిన రామకోటి రామరాజు భారతదేశం గర్వించదగ్గ సేవలు చేసిన కలాం






**మర్కూక్ జూలై 27(మీడియా టూడే )**
అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా సబ్బుబిళ్ళ మీద అబ్దుల్ కలాం చిత్రాన్ని చిత్రించి ఘన నివాళి అర్పించారు గజ్వేల్ కు చెందిన ప్రముఖ కళాకారుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన జనం ఒక సాధారణమైనదే కావొచ్చు కానీ మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేదిగా ఉండాలన్న ఆయన మాటలు మరువద్దన్నారు. పేపర్ బాయ్ గా కుటుంబానికి ఆసరాగా నిలిచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగారన్నారు. ఆయనే భారతరత్న ఆయనే రాష్ట్రపతి ఆయనే రచయిత ఖురాన్ అంటే అభిమానం. భగవద్గీత అంటే మమకారం అన్న మహోన్నతమైన మానవతావాది అన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (SIR) కార్యక్రమం

**- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: కేఎల్ఆర్, డీబీఆర్**

**- ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలి**



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ), జూలై 27 న్యూస్**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ప్రజజ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ా×=) కార్యక్రమం మహేశ్వరం నియోజకవర్గంలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి (డీబీఆర్) నియోజకవర్గంలోని పలు ా×= కేంద్రాలను సందర్శించి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డీబీఆర్ మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ా×= కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూాలు), బూత్ లెవెల్ అధికారులు (దీూాలు), కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, వారికి అవసరమైన సహాయం అందించేందుకు ప్రతి కేంద్రంలో ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. దీూాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను సులభతరం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మరియు డీబీఆర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సవరించుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ా×= కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

# ఎట్టకేలకు భవానీనగర్ సిమెంట్ రోడ్డు పనులకు శ్రీకారం

**ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో కదిలిన యంత్రాంగం**

**టెండర్ రద్దు.. కొత్త కాంట్రాక్టర్‌తో ప్రారంభమైన నిర్మాణ పనులు**



**ఉప్పల్, జూలై 27 (మీడియా టుడే ప్రతినిధి):**
నాచారం డివిజన్ పరిధిలోని భవానీనగర్ కాలనీలో ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. నిధులు మంజూరైనప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ప్రారంభం కాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యానికి కారణమైన కాంట్రాక్టర్ టెండర్‌ను రద్దు చేయించి, షార్ట్ టెండర్ ప్రక్రియ ద్వారా కొత్త కాంట్రాక్టర్‌ను నియమించి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. దీంతో భవానీనగర్‌లో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. పనులు ప్రారంభమైన అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ కాలనీవాసులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాగిరి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, విఠల్ యాదవ్, సురేందర్, ఆనంద్, వేణు, సుగుణాకర్ రావు, శ్రీనివాస్, యూసుఫ్, రాంచందర్, జహీర్ భాయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న దర్శనానికి ప్రత్యేక బస్సులు

**- ప్రతి శుక్రవారం రాత్రి ప్రత్యేక సర్వీస్**

**-- భక్తులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ జంగయ్య పిలుపు.**



**భద్రాచలం,జూలై 27(మీడియా టుడే):**
కోనసీమ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకన్న స్వామి దర్శనానికి భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం డిపో ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. ప్రతి శుక్రవారం రాత్రి 10 గంటలకు భద్రాచలం బస్ స్టాండ్ నుంచి డీలక్స్ ప్రత్యేక బస్సు (సర్వీస్ నెం. 98711) బయలుదేరుతుందని ఆయన వెల్లడించారు. పోను--రాను కలిపి టికెట్ ధర రూ. 1,000 మాత్రమేనని పేర్కొన్నారు. కలియుగ దైవంగా, కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా, "ఏడు వారాల వెంకన్న"గా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకన్న స్వామి దర్శనం కోసం ఈ ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల అభ్యర్థన మేరకు వరుసగా ఏడు వారాల పాటు ఈ సర్వీస్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. భద్రాచలం పట్టణంతో పాటు చర్ల, దుమ్ముగూడెం, ఎటపాక, బూర్గంపహాడ్, కుక్కునూరు, వేలేరుపాడు, అశ్వారావుపేట మండలాల భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఒక గ్రామం నుంచి 40 మంది భక్తులు ఉంటే, వారి ప్రాంతానికే ప్రత్యేక బస్సును పంపించే ఏర్పాట్లు కూడా చేస్తామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం టీజీఎస్ఆర్టీసీ భద్రాచలం స్టేషన్ మేనేజర్‌ను సంప్రదించవచ్చని లేదా 9553990399 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని డిపో మేనేజర్ జంగయ్య సూచించారు.

# స్త్రీ నిధి రుణాల రికవరీపై ప్రత్యేక కార్యాచరణరెండు నెలల్లో 90% రికవరీ లక్ష్యం

## కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 27:**
మెదక్ జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, వచ్చే రెండు నెలల్లో కనీసం 90 శాతం రికవరీ సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్త్రీ నిధి సమీక్ష కమిటీ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, అడిషనల్ డీఆర్డీఓ సరస్వతి, మెప్మా పీడీ హనుమంత రెడ్డితో కలిసి జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ, పెండింగ్ బకాయిలు, మండలాల వారీ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. రికవరీ శాతం తక్కువగా ఉన్న మండలాల ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులను కలెక్టర్ నేరుగా ప్రశ్నించి, వెనుకబడిన కారణాలను విశ్లేషించి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో స్త్రీ నిధి రికవరీలో మెదక్ జిల్లా 46వ స్థానంలో ఉందని పేర్కొన్న కలెక్టర్, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రికవరీ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లాలోని 605 వీవోల పరిధిలో రికవరీ తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి రుణగ్రహీతలకు అవగాహన కల్పించి వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. వచ్చే రెండు నెలల్లో కనీసం 90 శాతం రికవరీ సాధించే లక్ష్యంతో ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని, ప్రతిరోజూ సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. మెరుగైన పనితీరు కనబరిచిన మండలాలను అభినందిస్తామని, నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారణ చేస్తామని స్పష్టం చేశారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు మహిళా సంఘాలను ప్రోత్సహిస్తూ, వారికి మరింత ఆదాయ వనరులు కల్పించే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్త్రీ నిధి జోనల్ మేనేజర్ టి.వి. రవికుమార్ మాట్లాడుతూ, మండలాల వారీగా ప్రత్యేక రికవరీ ప్రణాళికలు రూపొందించి వీవోలు, ఏపీఎంలు, మండల సమాఖ్యలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బకాయిలు ఉన్న మహిళా సంఘాలకు అవగాహన కల్పించి అవసరమైతే ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తామని, సకాలంలో రుణాలు చెల్లించే సంఘాలను ప్రోత్సహిస్తూ రికవరీలో వెనుకబడిన మండలాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఆర్డీఓ సరస్వతి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ గంగారం, ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, వీవోలు పాల్గొన్నారు.

# సూర్యాపేటను బుల్లెట్ ట్రైన్ కారిడార్‌లో చేర్చి స్టేషన్ ఏర్పాటు చేయాలని రాస్తా రోకో

**అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో భారీగా నిలిచిన వాహనాలు.**



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 27.**
సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేంతవరకు అలుపెరుగని ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ ఆరుట్ల జానకి రెడ్డి హెచ్చరిం చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంజనాపూరి కాలని దగ్గర జాతీయ రహదారి 65 పై అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రం జాతీయ రహదారి--65పై ఉన్న ప్రధాన వాణిజ్య పట్టణమని, తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణించే ప్రజలకు కీలక రవాణా కేంద్రంగా నిలిచిందని పేర్కొన్నారు. వరి, పత్తి, ఎర్ర మిరప, జొన్న వంటి పంటల ఉత్పత్తి, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లులు, విద్యా మరియు పారిశ్రామిక సంస్థలతో సూర్యాపేట ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. గతంలో ప్రతిపాదించిన బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను చేర్చినప్పటికీ, ప్రస్తుతం పరిశీలిస్తున్న మూడో అలైన్‌మెంట్‌లో సూర్యాపేటను తొలగించడం జిల్లా ప్రజలకు తీరని అన్యాయం జరుగు తుందన్నారు. సూర్యాపేట జిల్లాలో గత 20 సంవత్సరాలుగా రైల్వే మార్గం కోసం పోరాటాలు కొనసాగుతు న్నాయని అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ రాకుంటే జిల్లా అందాకారంలోకి నెట్టబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదు దశాబ్దాలుగా రైల్వే సౌకర్యం కోసం చిరకాలంగా ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. బుల్లెట్ ట్రైను సాధించేంతవరకు దశల వారిగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గంటపాటు రాస్తారోకో నిర్వహించడంతో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి రాజా, తండు శ్రీనివాస్ యాదవ్, ఊర రామ్మూర్తి యాదవ్, బిజెపి జిల్లా నాయకులు చల్ల మల్ల నరసింహ, సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, సుందరి సురేష్ సిపిఐ జిల్లా నాయకులు బూర వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంట నాగయ్య, ఎం సిపిఐ (యూ)జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సతీష్, బిఆర్ఎస్ నాయకులు వల్లోజు ప్రశాంత్, దొంగరి యుగంధర్ వివిధ సంఘాల నాయకులు రమణాచారి, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పెల్లి సైదులు, కోట గోపి, భూపతి రాములు, కునుకుంట్ల సైదులు, పోలే బోయిన కిరణ్, పేర్ల నాగయ్య, నల్లెడ మాధవరెడ్డి, ధనియాకుల శ్రీకాంత్, ఆవుల నాగరాజు, బుద్ధ సత్యనారాయణ, గుండాల సందీప్, ఎస్.కె అబ్దుల్ కరీం, సట్టు నాగయ్య, భయ్యా మల్లికార్జున్ యాదవ్, నవిలే ఉపేందర్, నేరెళ్ల మధు గౌడ్, కంచరపల్లి సైదులు, పటేల్ నరసింహారెడ్డి, గట్ల రమా శంకర్,నారా బోయిన కిరణ్, బొమ్మగాని వినయ్ గౌడ్, ఎర్ర అఖిల్, కొత్తపల్లి రేణుక, మద్దెల జ్యోతి, మేకనబోయిన సైదమ్మ, పుల్లూరి సింహాద్రి, కోడి లింగయ్య, గుగులోతు రాజారాం, తాళ్లపల్లి మధు, బండ్లపల్లి పాండురంగ చారి, స్వామి నాయుడు, ఉప్పల చారి, వేల్పుల వెంకన్న, బుర్ర శ్రీనివాస్, వజ్జే శ్రీను, జె. నరసింహారావు , బూర్గుల ప్రభాకర్, దేవరకొండ యాదగిరి, మిడిసినమెట్ల అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ పూర్తి చేయాలి



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్ : జూలై 27.**
ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఏ ఐ సి సి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఆత్మకూర్(ఎస్) మండలంలోని బొప్పారం గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (రా×=) ప్రక్రియను, బీఎల్ఓల (దీూా), బిఎల్ఏ(దీూా) ల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, ఆత్మకూర్(ఎస్) మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు రామచంద్రారెడ్డి. గ్రామంలో ఆయన నేరుగా పర్యటించి, ఓటర్ల నమోదు మరియు ఫారాల సేకరణ తీరును పరిశీలించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అర్హులైన ఓటరు జాబితా నుంచి మిగిలిపోకుండా, ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో ధృవీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు.అలాగే ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను త్వరితగతిన తిరిగి స్వీకరించి, డిజిటలైజేషన్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు వేగవంతం చేస్తామని దీూా లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపగాని పెద్ద వెంకన్న, గోపగాని రవి, బాషాపంగు లింగయ్య, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, సర్ ఇంచార్జ్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తన్నీరు పురుషోత్తం, జిల్లా కార్యదర్శి భూతం లింగయ్య, మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, గుంటూరు చిట్టిబాబు, జమండ్ల సత్యనారాయణ రెడ్డి, శిగ శ్రీనివాస్, కోన అయోధ్య, నాగు నాయక్, ఎల్లా చారి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ట్రావెలర్ హరీష్‌కు ఘన స్వాగతం




**మందమర్రి, జూలై 27,మీడియా టుడే.**
మందమర్రికి చెందిన తెలుగు ట్రావెలర్ హరీష్ అఖిల భారత బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి స్వగ్రామానికి చేరుకున్నారు. హీరో హెచ్ఎఫ్ డీలక్స్ (ఝా19ఎ5632) మోటార్‌సైకిల్‌పై సుమారు 100 రోజుల్లో 25 వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక ప్రాంతాలను సందర్శించడం విశేషం.యాత్రలో భాగంగా దేశంలోని నాలుగు చార్‌ధామ్‌లు, 12 జ్యోతిర్లింగాలు, 18 శక్తిపీఠాలను దర్శించిన హరీష్, అనేక చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వారసత్వ ప్రాంతాలు, ప్రకృతి అందాలను సందర్శించారు. భారతదేశ వైవిధ్యం, సంస్కృతి, ఆధ్యాత్మిక సంపద, పర్యాటక విశేషాలను ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో తన 'తెలుగు ట్రావెలర్ హరీష్' యూట్యూబ్ ఛానల్ ద్వారా యాత్ర విశేషాలను నిరంతరం ప్రజలతో పంచుకున్నారు.సాధారణ మోటార్‌సైకిల్‌పై దేశవ్యాప్తంగా వేల కిలోమీటర్లు ప్రయాణించి ఈ అరుదైన యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. యువతలో దేశాన్ని స్వయంగా సందర్శించి తెలుసుకోవాలనే ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సంకల్పం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే సందేశాన్ని హరీష్ తన యాత్ర ద్వారా చాటిచెప్పారు.స్వగ్రామమైన మందమర్రికి చేరుకున్న హరీష్‌కు స్థానిక ప్రజలు, అభిమానులు, స్నేహితులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన సాధించిన ఈ విశిష్ట ఘనతపై పలువురు ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు, ప్రయాణికులు, సామాజికవేత్తలు అభినందనలు తెలియజేస్తూ, మందమర్రికి మంచి గుర్తింపు తీసుకొచ్చిన హరీష్ మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఐఐటీలో సీటు సాధించిన నిరుపేద రైతు కుమారుడు అభిలాష్ రావు

## గట్టులింగంపల్లి గ్రామంలో సంబరాలు ఘనంగా సన్మానించిన గ్రామస్థులు

**నారాయణఖేడ్, జూలై 27:**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూరు మండలం గట్టులింగంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబానికి చెందిన అభిలాష్ రావు ప్రతిష్ఠాత్మక భారతీయ సాంకేతిక విద్యాసంస్థ (ఐఐటీ)లో సీటు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. సన్నకారు రైతు మారుతిరావు కుమారుడైన అభిలాష్ రావుకు కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ్ ఐఐటీలో ప్రవేశం లభించడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో అభిలాష్ రావును పలువురు విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించి అభినందించారు. సామాన్య కుటుంబంలో జన్మించిన అభిలాష్ రావు కష్టపడి చదివి ఐఐటీలో సీటు సాధించడం ప్రతి విద్యార్థికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పట్టుదలతో చదివితే ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని అభిలాష్ విజయం నిరూపించిందన్నారు.తమ కుమారుడు ఐఐటీలో సీటు సాధించడం తమ కుటుంబానికి ఎంతో గర్వకారణమని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.అభిలాష్ రావు మాట్లాడుతూ, "కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు. నా శ్రమకు ప్రతిఫలంగా ఐఐటీలో సీటు వచ్చింది. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో శ్రమిస్తే తప్పకుండా విజయాన్ని అందుకోవచ్చు. భవిష్యత్తులో ఉన్నతాధికారిగా సేవలందించడమే నా లక్ష్యం" అని తెలిపారు.అభిలాష్ రావు సాధించిన ఈ విజయం గట్టులింగంపల్లి గ్రామానికే కాకుండా నారాయణఖేడ్ నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచింది.

# పచ్చని భవిష్యత్తుకు సీఆర్పీఎఫ్ అటవీ శాఖ హరిత సంకల్పం

## వన మహోత్సవం సందర్భంగా భారీగా మొక్కల నాటకం

## పర్యావరణ పరిరక్షణే దేశ భద్రతకు బలమైన పునాది కమాండింగ్ ఆఫీసర్





**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27: వినోద్ మీడియా టుడే**
అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని చాటిచెబుతూ భద్రాచలం అటవీ శాఖ, కేంద్ర రిజర్వ్ పోలీసు బలగం సీఆర్పీఎఫ్ 141వ బెటాలియన్ సంయుక్త ఆధ్వర్యంలో వన మహోత్సవం 2026ను ఘనంగా నిర్వహించారు. సీఆర్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులు, జవాన్లు, అటవీ శాఖ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని మొక్కలు నాటారు.కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల స్థానిక జాతుల మొక్కలను నాటి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టారు. భూమిపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా తీర్చిదిద్దాలని అధికారులు సూచించారు. మొక్కలు మనకు ప్రాణవాయువు అందించడమే కాకుండా వర్షపాతం, జీవవైవిధ్యం, భూగర్భ జలాల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.ఈ సందర్భంగా 141వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ, "అడవులు దేశ సంపద మాత్రమే కాదు భావితరాల జీవనాధారం పర్యావరణ భద్రత బలోపేతమైతేనే దేశ భద్రత మరింత పటిష్ఠంగా ఉంటుంది" అని పేర్కొన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖతో కలిసి పనిచేయడానికి సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ, వన మహోత్సవం కేవలం మొక్కలు నాటే కార్యక్రమం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడే సామాజిక ఉద్యమమని పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించినప్పుడే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రజల భాగస్వామ్యంతోనే హరిత తెలంగాణ లక్ష్యం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2వ ఇన్‌చార్జ్ (2 ×/జ) రాజేష్ యాదవ్, అసిస్టెంట్ కమాండెంట్ వివేక్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జస్వంత్ ప్రసాద్, భద్రాచలం అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సీఆర్పీఎఫ్ 141వ బెటాలియన్ జవాన్లు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అడవుల పరిరక్షణతో పాటు ప్రకృతి సంపదను భావితరాలకు అందించాలని అధికారులు, జవాన్లు, అటవీ సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ శాఖలు, భద్రతా బలగాల సమన్వయంతో నిర్వహించిన ఈ హరిత కార్యక్రమం అందరి ప్రశంసలు అందుకుంది.జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

# వర్షాభావ పరిస్థితుల్లో వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

## కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 27:**
ప్రస్తుత ఎల్‌నినో (వర్షాభావ) పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి వంటి అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను రైతులు విస్తృతంగా సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళాను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాంతాల వారీగా నేల స్వభావం, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే పెట్టుబడి తగ్గడంతో పాటు దిగుబడి, ఆదాయం కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రభుత్వం ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను రైతులకు ఒకే వేదికపై సరసమైన ధరలకు అందుబాటులో ఉంచిందని చెప్పారు.రైతులు సమీప రైతు వేదికల్లో నిర్వహిస్తున్న విత్తన మేళాలను సద్వినియోగం చేసుకుని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనల మేరకు తమ ప్రాంతానికి అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటిగ్రేటెడ్ వ్యవసాయం ఎంతో అవసరమని పేర్కొన్న కలెక్టర్, వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలు, పశుసంవర్ధక రంగం, కూరగాయల సాగు వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను చేపడితే రైతులకు ఏడాది పొడవునా ఆదాయం లభిస్తుందని వివరించారు. ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చన్నారు .కూరగాయల సాగు, ఉద్యానవన పంటలు రైతులకు అధిక ఆదాయం అందిస్తున్నాయని, పశుసంపద అభివృద్ధికి అవసరమైన మేత పంటల సాగుపై ప్రభుత్వం 75 శాతం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలోని వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు ఆధునిక సాగు విధానాలు, ప్రత్యామ్నాయ పంటలపై నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, రైతులకు అవసరమైన ప్రతి విషయంలో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. మెదక్ జిల్లా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అనుసరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో తక్కువ వర్షపాతం నమోదవుతున్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, ఈ అంశంపై మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# '8 కిలోల తరుగు' పేరిట రైతుల కష్టార్జితాన్ని కొల్లగొట్టారు

## రూ.71 లక్షల అవినీతిపై ప్రభుత్వం ఎందుకు మౌనం?

## టీఆర్ఎల్ సహకార సంఘాల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి - రైతులకు నష్టం భర్తీ చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27: వినోద్ మీడియా టుడే**
రైతులు ఏడాది పొడవునా కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలోనే క్వింటాకు 8 కిలోల చొప్పున 'తరుగు' పేరుతో అక్రమంగా కోత విధించి సుమారు రూ.71 లక్షల మేర రైతుల సొమ్ము దోచుకున్నారని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్రీయ లోకల్ టీఆర్ఎల్) ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు కట్టా సతీష్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతు పండించిన ప్రతి గింజకు విలువ ఇవ్వాల్సిన ప్రభుత్వం, సహకార సంఘాల్లో జరుగుతున్న అక్రమాలను చూసీచూడనట్లు వ్యవహరించడం బాధాకరమని విమర్శించారు.రైతుల వద్ద నుంచి బలవంతంగా తరుగు పేరుతో ధాన్యం కోత విధించడం చట్టవిరుద్ధమని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కోట్ల రూపాయల విలువైన ధాన్యం అక్రమంగా మళ్లించబడిందనే అనుమానాలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల శ్రమను దోచుకున్న వారిని కాపాడే ప్రయత్నం కాకుండా, ప్రభుత్వం వెంటనే ప్రత్యేక విచారణ కమిటీని నియమించి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు.అవినీతికి పాల్పడిన అధికారులైనా, సహకార సంఘాల బాధ్యులైనా ఎవరినీ ఉపేక్షించకుండా క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే పరిహారంగా చెల్లించాలని, భవిష్యత్తులో ఇలాంటి దోపిడీ పునరావృతం కాకుండా పారదర్శక ధాన్యం కొనుగోలు విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాల ముట్టడి, కలెక్టరేట్ ముట్టడి, రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు సిద్ధమవుతామని టీఆర్ఎల్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేజీ నరసింహారావు, టీఆర్ఎల్పీ రాష్ట్ర అధ్యక్షుడు



డాక్టర్ కూరగంటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి జి. నరసింహారావు, జి. బీరప్ప, యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. రాజ్‌కుమార్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు విక్రమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్న, స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షుడు పృథ్వి నాయక్, స్టూడెంట్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్యాణ్, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంపుడు కుక్కల కొట్లాట, మెట్లపై నుండి జారి ముక్కలుగా విరిగిన కాలు



**కోదాడ, జూలై 27 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలలో పచ్చెలుగా పగిలి విరిగిన కాలి ఎముకలకు ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స ద్వారా రాడ్ వేసి ప్లేటు బిగించి స్టెయిన్లెస్ స్టీల్ వైర్ తో ఎముకల ముక్కలను జతచేసి అతికించడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే కోదాడ పట్టణం లో ఒక కుటుంబం ప్రేమతో కుక్కలను పెంచుకుంటున్నారు . యజమానిలేని సమయంలో ఎందుకు గొడవ వచ్చిందో తెలియదుకాని రెండు ఆడ కుక్కలు దారుణంగా కోట్లాడి మెట్లపైనుండి కింద పడ్డాయి. దానితో కింద పడిన ఒక కుక్కకి ముందు కాలు పాలు చోట్ల విరిగి , విరిగిన ఎముకలు పచ్చెలు పచ్చెలుగా చెదిరి అంచులు చర్మానికి గుచ్చుకుని తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకురాగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య అతి క్లిష్టమైన ఆర్థోపెడిక్ ఆపరేషన్ నిర్వహించి విరిగి ముక్కలుగా విడిపోయిన ఎముకలను దగ్గరకు చేర్చి ప్లేట్, రాడ్ మరియు స్టీల్ వైర్ తో అతికించి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. తీవ్ర గాయాలై కాలు వాపు వచ్చిన మరో కుక్కకి వైద్యం చేసి దెబ్బతిన్న పెంపుడు కుక్కలకు ఉపశమనం కల్పించారు.శస్త్ర చికిత్సలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ సాగర్ పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల విలీనానికి వ్యతిరేకంగా తెలంగాణ రక్షణ సేన ధర్నా



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 27.**
రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలను కుదించే ఆలోచనను వ్యతిరేకిస్తూ తెలంగాణ రక్షణ సేన (ౖ=ా) పార్టీ ఆధ్వర్యంలో మెదక్ పోస్టాఫీస్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బట్టి అజయ్ మాట్లాడుతూ, పాఠశాలల విలీనం వల్ల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలను దూర ప్రాంతాలకు చదువుకోడానికి పంపేందుకు తల్లిదండ్రులు వెనుకాడే అవకాశం ఉందని తెలిపారు. దీంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీనపడటంతో పాటు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు పరోక్షంగా ప్రయోజనం చేకూరుతుందని ఆరోపించారు.పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడిచినా విద్యార్థులకు యూనిఫారాలు, కొత్త స్కూల్ కిట్లు అందించలేదని విమర్శించారు. అలాగే మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన అన్ని సౌకర్యాలను వెంటనే విద్యార్థులకు కల్పించాలని డిమాండ్ చేశారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాలో లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 27:**



మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎలాంటి లీకేజీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అల్లదుర్గ్, టేక్మాల్ మండల కేంద్రాల్లోని మిషన్ భగీరథ నీటి సరఫరా పంపింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. నీటి సరఫరా వ్యవస్థ పనితీరు, నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరాలో లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో నీటి నిల్వ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి, ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వారావుపేట మండలంలో ప్రత్తి పంటల పరిశీలన -- రైతులకు విత్తన మేళా నిర్వహణ



**అశ్వారావుపేట మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మధు (మీడియా టుడే )**

ఈ రోజు అశ్వారావుపేట మండలంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శ్రీ పి. రవికుమార్ గారు, మండల వ్యవసాయ అధికారి శ్రీ పి. శ్రీనివాసరావు గారు పలు గ్రామాల్లో ప్రత్తి పంటలను సందర్శించి పంట ఎదుగుదల, తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలను పరిశీలించి రైతులకు తగిన సూచనలు అందించారు. అనంతరం అశ్వారావుపేట రైతు వేదికలో ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ విత్తన మేళాను నిర్వహించారు. ఈ మేళాలో అపరాల పంటలు, మినుములు, పెసర, కంది, అలాగే వివిధ రకాల కూరగాయల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అధికారులు రైతులకు సూచించారు. మండలంలోని రైతు సోదరులు ఈ విత్తన మేళాను సద్వినియోగం చేసుకొని అవసరమైన విత్తనాలను పొందాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రైతులు, ఏఈఓ లు సతీష్, భాను, రవీంద్ర మరియు విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## ముగ్గురు ఏఎస్సైలకు ఎస్సైలుగా పదోన్నతి

## పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయి

### - ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి: ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 27:**

మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తున్న రాంబాబు, జైపాల్‌రెడ్డి, కృష్ణమూర్తిలకు ఎస్సైలుగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ పదోన్నతి పొందిన అధికారులకు ఎస్సై ర్యాంక్ చిహ్నాలను అలంకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, అధికారులు తమ విధులను అంకితభావంతో, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. నూతన బాధ్యతల్లో ప్రతిభ కనబరుస్తూ పోలీస్ శాఖకు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

## బాలికను వేధించిన కేసులో యువకుడికి ఏడాది జైలు, రూ.20 వేల జరిమానా

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 27**



ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను వేధిస్తూ, పెళ్లి చేసుకుంటానంటూ లవ్ లెటర్ రాసి, అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులను బెదిరించిన కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు తీర్పు వెలువరించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, టిప్పర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న చాకలి కుమార్ (21) ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను వెంటపడుతూ, పెళ్లి చేసుకుంటానంటూ లవ్ లెటర్ రాశాడు. ఆ లేఖను తన స్నేహితుడి ద్వారా బాలికకు పంపించే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు గ్రామ పెద్దలను ఆశ్రయించారు. గ్రామ పెద్దలు ప్రశ్నించగా లేఖ తానే రాసినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం 2023 ఫిబ్రవరి 19న బాలిక తల్లిదండ్రులను అసభ్య పదజాలంతో దూషిస్తూ, చంపేస్తానంటూ బెదిరించడంతో బాధిత కుటుంబ సభ్యులు శివంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ రవికాంత్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య వాదనలు వినిపించగా, సాక్ష్యాధారాలను పరిశీలించిన ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభావాలి నిందితుడు చాకలి కుమార్‌కు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తు, విచారణలో ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ, సీడీఓ ఆనంద్, భరోసా లీగల్ అడ్వైజర్ శ్వేతా సహకరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**సూర్యాపేట జిల్లా మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: జూలై 27.**

ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు. ప్రజావాణి దరఖాస్తులు 98 ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్య వేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 60 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 11,డిపిఓ 6, డి ఏం అండ్ హెచ్ ఓ 5, మిగిలిన 16 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయాని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డి ఆర్ డి ఎ పి డి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, సిపిఓ కిషన్, డిఇఓ అశోక్ జిల్లా అధికారులు, తదితరులు హాజరైనారు

# ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడిపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

### రాజకీయ ప్రేరేపిత ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్

### లేనిపక్షంలో మరోసారి జెన్ జీ పోరాటం తప్పదని ఏఐవైఎఫ్ హెచ్చరిక




**ఉప్పల్, జూలై 27: (మీడియా టుడే ప్రతినిధి)** :ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ రౌషన్ కుమార్ సిన్హా, దేశవ్యాప్తంగా ఇతర విద్యార్థి, యువజన నాయకులపై నమోదు చేసిన తప్పుడు, రాజకీయ ప్రేరేపిత ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్‌నగర్ వై జంక్షన్ కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల నిర్వహణలో జరిగిన అవకతవకలు, విద్యార్థులపై కొనసాగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, యువజన నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల హక్కులను కాలరాసే చర్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిలిపివేయాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని కోరారు. ఇటీవల విద్యార్థి నేతలతో జరిగిన చర్చల్లో దేశవ్యాప్తంగా నిరసనల్లో పాల్గొన్న వారిపై నమోదైన కేసులను ఉపసంహరించుక ంటామని కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని గుర్తు చేశారు. అయితే, ఆ హామీకి విరుద్ధంగా రెండు రోజుల వ్యవధిలోనే దేశవ్యాప్తంగా నిరసనల్లో పాల్గొన్న సుమారు 470 మంది విద్యార్థి, యువజన నాయకులను అరెస్టు చేసి, వందల మందిని రిమాండ్‌కు పంపడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే చర్య అని విమర్శించారు. వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని, లేనిపక్షంలో మరోసారి జెన్ జీ పోరాటాన్ని ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శ్రీకాంత్, హైదరాబాద్ ఏఐవైఎఫ్ అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, నాయకులు షేక్ మహమూద్, మొగిలి లక్ష్మణ్, సైఫ్ అలీ ఖాన్, కళ్యాణ్, సి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులపై జాప్యం వద్దు..కలెక్టర్ అంకిత్

### - గడువులోగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,జూలై 27(మీడియా టుడే):** జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందనతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. భూ వివాదాలు, రెవెన్యూ, ఉపాధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, మిగిలిన వాటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రజావాణి ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే వేదిక అని పేర్కొంటూ, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రజావాణిలో వినతులు..జూలూరుపాడు మండలం పడమటి నరసాపురానికి చెందిన పారుపల్లి నాగలక్ష్మి ప్రభుత్వ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని కోరగా, జిల్లా ఉపాధి కల్పనాధికారికి ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం బొచ్చాయిగూడెంకు చెందిన బుగ్గ పద్మ భర్త మృతి అనంతరం ఆర్ఓఎఫ్ఆర్ భూమిని తన పేరుపై మార్చి రైతు భరోసా వర్తింపజేయాలని కోరగా, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్నపురెడ్డిపల్లికి చెందిన వడ్డేపల్లి రత్నకుమారి ఇందిరమ్మ ఇంటి ఎల్–3 జాబితాను ఎల్–1కు మార్చాలని చేసిన వినతిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఎండార్స్ చేశారు. అశ్వరావుపేట మండలం మల్లాయిగూడెంకు చెందిన బేతి వెంకాయమ్మ భూమి ఆన్‌లైన్ నమోదు పూర్తి చేసి కొత్త పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరగా, అశ్వరావుపేట తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు వినతులతో పాటు సంబంధిత ఆధారాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు తాకట్టు పెట్టొద్దు

### - కలెక్టర్ కార్యాలయం ఎదుట తల్లిదండ్రుల ఆందోళన

**నిర్మల్, జూలై 27 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** బెస్ట్ అవైలబుల్ స్కూల్ (దీూూా) పథకం కింద చదువుతున్న తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం నిర్మల్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. “మా పిల్లల భవిష్యత్తు తాకట్టు పెట్టొద్దు” అనే నినాదాలతో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ, దీూూా పథకం కింద తమ పిల్లలు ప్రస్తుతం చదువుతున్న ఒక ప్రైవేట్ పాఠశాలలో విద్యాబోధన సరిగా జరగడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో పాఠశాల యాజమాన్యం పూర్తిగా విఫలమైందని, బోధనా ప్రమాణాలు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. దీనివల్ల పిల్లల చదువు తీవ్రంగా దెబ్బతింటోందని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల, ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరినీ వెంటనే మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన విద్యాబోధన ఉన్న మరో పాఠశాలలో చేర్పించేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీూూా పథకం లక్ష్యం పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమేనని, కానీ కొందరు ప్రైవేట్ పాఠశాలల నిర్లక్ష్యంతో ఆ లక్ష్యం నీరుగారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం తల్లిదండ్రులు తమ సమస్యలను వివరిస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల విద్యా హక్కులను పరిరక్షించి, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆందోళనలో



దీూూా పథకం విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు.

# నడవలేని వృద్ధుడి బాధపై వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ

### ప్రజావాణిలో వృద్ధుడి వద్దకే వెళ్లి సమస్య తెలుసుకున్న ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి. జూలై 27:**

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నడవలేని స్థితిలో వచ్చిన ఓ వృద్ధుడి సమస్యపై జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భద్రయ్య (75) నడవలేని స్థితిలో పోలీస్ కార్యాలయానికి రావడాన్ని రిసెప్షన్ సిబ్బంది సరిత గమనించి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కార్యాలయం నుంచి బయటకు వచ్చిన ఎస్పీ భద్రయ్య వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఆయన సమస్యను తెలుసుకున్నారు. భద్రయ్య తనకు చెందిన 36 గుంటల భూమిని తన ఇద్దరు కుమారులు నోముల రాజు, నోముల శ్రీనివాస్ తనకు తెలియకుండా తమ పేర్లపై అక్రమంగా పట్టా పుస్తకాలు చేయించుకున్నారని వాపోయారు. అలాగే తన కుమార్తె లావణ్యను ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, తనను సరిగా చూసుకోవడం లేదని, అన్నం కూడా పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుడి బాధను సానుభూతితో విన్న జిల్లా ఎస్పీ వెంటనే నర్సాపూర్ ఎస్ఐ రంజిత్‌రెడ్డికి ఫోన్ చేసి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధితుడికి న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, బాధితులకు న్యాయం అందేలా చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు.

# కోసూరుకు నివాళులు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు,మాజీ సుడా డైరెక్టర్కోసూరు రమేశ్ గౌడ్ అనారోగ్య కారణాలతో మరణించారు.వారి దశ దిన కర్మ 3 టౌన్ ప్రాంతంలోని వారి అపార్ట్మెంట్ నందు జరిగింది.ఈ కార్యక్రమముకు హాజరయ్యి కీర్తిశేషులు రమేశ్ కు నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, నగర కార్యదర్శి సముద్రాల శ్రీనివాసరావు మరియు కె కె సి చైర్మన్ సి హెచ్ విప్లవ కుమార్ తదితరులు ఉన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## జీవో 25ను సవరించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 50 శాతం పిట్మెంటుతో పిఆర్సి ప్రకటించాలని హక్కుల సాధనే పీఎస్హెచ్ఎమ్ఏ సంఘం ప్రధాన ధ్యేయం




**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే 27**
గణపురం మండల కేంద్రంలో హక్కుల సాధనే పీఎస్హెచ్ఎమ్ఏ సంఘం ప్రధాన ధ్యేయమని పీఎస్హెచ్ఎమ్ఏ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు ఎల్. గణపతి, ప్రధాన కార్యదర్శి పంచిక భగవాన్ రెడ్డి లు అన్నారు. సోమవారం ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు గణపురం మోడల్ స్కూల్ శిక్షణ కేంద్రంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులు పట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎల్. గణపతి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు ప్రతికూలంగా ఉన్న జీవో 25ను సవరించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే 50 శాతం ఫిట్మెంట్తో పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేసి, పే యూనిట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పంచిక భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులందరికీ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని, ప్రధానోపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి హక్కులు, సౌకర్యాల కోసం సంఘం కృషి చేస్తూ విద్యా అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి. రాజిరెడ్డి, ఎల్. రమేష్ నాయక్, పసుల భద్రయ్య, బి. శ్రీనివాస్, కె. శ్రీనివాస్ రెడ్డి, బిల్ల విజయ, గీతారాణి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవానందపురం పాండురంగ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**
సిద్ధిపేట జిల్లా గజ్వేల్ డివిజన్ మార్కుక్ మండలం భావనందపురం గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించిన 95వ ఆషాడి ఉత్సవాలలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ఆశ్రమంలోని శ్రీ పాండురంగ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పుష్కలమైన వర్షాలు కురిసి రైతులు సమృద్ధిగా పంటలు పండించాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు బీర్ల అయిలయ్యకి, వారి కుటుంబ సభ్యులకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ఆశ్రమంలోని ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల విశేష పాల్గొనడం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తదుపరి ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన ప్రత్యేక మహాప్రసాద భోజనాన్ని బీర్ల అయిలయ్య కుటుంబ సభ్యులతో కలిసి స్వీకరించారు. భక్తులతో ఆప్యాయంగా మమేకమై ఉత్సవాల విశిష్టతను తెలుసుకుని ఆశ్రమ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)రైతు వేదికలో విత్తనమేలను ప్రారంభించిన వ్యవసాయ అధికారి శ్రీనివాస్

**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**



విత్తనమేల- రైతు ముంగిట్లో నాణ్యమైన ఆరుతడి పంటల విత్తనాల లభ్యత ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలోని రైతు వేదికలో విత్తనమేలని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆత్మకూరు(ఎం)వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంటను తగ్గించి అట్టి నీటితో ఆరుతడి పంటలు వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. అదేవిధంగా, ఆరుతడి విత్తనాలు అయినా కందులు, జొన్నలు, మినుములు మరియు పెసర్లు అదేవిధంగా గడ్డి జాతి పశుగ్రాస విత్తనాలు ఈ విత్తనమేలనందు పెట్టి రైతులు ఈ విత్తనమేలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి ధనలక్ష్మి , ఉప సర్పంచ్ నరేష్ వార్డ్ నెంబర్లు పాక్స్ డైరెక్టర్లు, మహిళా సంఘాలు , ఏపీవో, పంచాయతి సెక్రటరీ రైతు సోదరులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మీ రాజశేఖర్, అశోక్, వేణు ,మరియు డీలర్లు పాల్గొనడం జరిగింది.

# పరిగి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మల్టీ జోన్

### -II ఐజీపీ షహనవాజ్ ఖాసీం





**వికారాబాద్ మీడియా టుడే జూలై 27:-**
వార్షిక తనిఖీలలో భాగంగా మల్టీ జోన్--×× గౌరవ ఐజీపీ శ్రీ షహనవాజ్ ఖాసీం, ఐపిఎస్ గారు సోమవారం పరిగి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ గారు ఐజీపీ గారికి బొకే అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం స్వీకరించిన ఐజీపీ గారు పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.తనిఖీలో భాగంగా పోలీస్ అధికారుల, సిబ్బంది క్రమశిక్షణ, విధి నిర్వహణ, ప్రజలతో వ్యవహరించే తీరు, సేవల నాణ్యతను సమగ్రంగా పరిశీలించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. అనంతరం కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన ఐజీపీ గారు "వికారాబాద్ రక్షణ నేత్రం" కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ వ్యవస్థ పనితీరును పరిశీలించి పోలీసుల పనితీరును ప్రశంసించారు.పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసు ఫైళ్లు, స్టేషన్ డైరీలు, మాల్ఖానా, రిసెప్షన్, లాక్అప్, మహిళా సహాయ కేంద్రం, సీసీటీఎన్ఎస్, డిజిటల్ రికార్డుల నిర్వహణ తదితర విభాగాలను పరిశీలించి పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, సాక్ష్యాధారాల సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఐజీపీ గారు మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, సేవా దృక్పథంతో ప్రజలకు న్యాయం చేయాలని, సైబర్ నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, గోల్డెన్ అవర్‌లో బాధితులకు తక్షణ సహాయం అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయడం, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ నెట్‌వర్క్‌ను సమర్థవంతంగా వినియోగించి శాంతిభద్రతలను పరిరక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం పరిగి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపిఎస్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి సీఐ కొండల్ రెడ్డి, పరిగి ఎస్ఐ మోహన కృష్ణతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్

### ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు - అదనపు ఎస్పీ

**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే ప్రతినిధి:**
జిల్లా ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్ తెలిపారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. అనంతరం సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్లలో తమ సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు త్వరితగతిన, పారదర్శకంగా న్యాయం అందించడమే సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని



అదనపు ఎస్పీ తెలియజేశారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

### జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల ధర్నా




**న్యూఢిల్లీ, జూలై 27: (జనగామ ప్రతినిధి) మీడియా టుడే:-**
దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పై తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో గళమెత్తారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ పాత్రికేయులు పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ లో పెద్ద ఎత్తున ధర్నా చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపునందుకొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఢిల్లీ తరలివచ్చిన పాత్రికేయులు ధర్నాలో పాల్గొని సమస్యలపై గొంతెత్తారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నాయకులు, ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులందరి పక్షాన తెలంగాణ జర్నలిస్టులు ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ధర్నా చేయడం అభినందనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పాత్రికేయుల సంక్షేమం, భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ముందుండి పోరాటం చేయడం గొప్ప విషయమని అన్నారు.ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ఈ ధర్నాలో పాల్గొని ఉద్యమానికి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యులు మాన్విక మిశ్రా, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుదుతాడి బాపురావు, కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభ రావు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్ధరణ, రిటైర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జర్నలిస్టుల రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు పునఃసమీక్ష తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు అందజేశారు.

# సోషల్ మీడియా కన్వీనర్ల నియామకం

**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలాగందుల మహేష్ ఆధ్వర్యంలో సోమవారం రోజు వివిధ గ్రామాల సోషల్ మీడియా కన్వీనర్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు,ప్రధాన కార్యదర్శి జన్నాయి కోడె నగేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ భాషా బోయిన పద్మ పాపయ్య,జిల్లా కార్యదర్శి తవిటి నర్సి రెడ్డి, ఓబీసీ సెల్ మండలాధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి,
తదితరులు పాల్గొన్నారు.
1. ఆత్మకూరు(ఎం)రాచమల్ల ప్రసాద్ ,ఆలేటి నరసింహ; 2. పల్లె పహాడ్ -గజ్జెల్లి పరమేష్; 3. పారుపల్లి- అన్నెబోయిన సాయిబాబా ;4. సారగాండ్లగూడెం - శ్రీనివాస్ రెడ్డి; 5. రాయపల్లి -జెట్ట రవి;6. సర్వేపల్లి- పంది మల్లేశం; 7. తిమ్మాపురం -కోసన మల్లేశం;8. మొరిపిరాల -గుణగంటి ప్రశాంత్; 9.మోదిగుంట - సోలిపురం ఉపేందర్ రెడ్డి; 10.కాల్వపల్లి- పలసం మహేష్;11.సింగారం -దేవరపల్లి సురేందర్ రెడ్డి; 12.కొరటికల్ -కట్టెకొల రమేష్; 13.పల్లెర్ల -సంగపాక సతీష్; 14.లింగరాజుపల్లి -ఇర్రి సురేష్ ;15.తుక్కాపురం- శనిగరం నవీన్;16.రహీం ఖాన్ పెట్ -బూడిద విజయ్;17. పోతిరెడ్డిపల్లి -మోహన్ రెడ్డి; 18. ఖప్రాయపల్లి - బండ కృష్ణ;19. టీ రేపాక -సిరిపురం పరుశరాములు;20. ఉప్పలపహాడు -లోడే భానుచందర్; 21. మోదుబాయి గూడెం -వట్టెపు ప్రశాంత్;22. పుల్లాయిగూడెం -చిన్నబోయిన మహేష్; 23. కూరెళ్ళ- మచ్చ గిరి; 24. రాఘవాపురం- కాటం మధు; 25. నరసాపురం -ఏనుగుల ఉప్పలయ్య; 26. దుప్పల్లి - పలసం స్వామి లు నియామకం అయ్యారు.

## మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్గా రాచమల్ల ప్రసాద్ నియామకం

### నియామకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు -కృతజ్ఞతలు తెలిపిన రాచమల్ల ప్రసాద్

**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా నూతనంగా నియమించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంత రెడ్డికి,పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డికి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులుకి, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, పార్టీ కార్యక్రమాలు, తెలంగాణ ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని రాచమల్ల ప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# పాలడుగు యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పావిరాల కృష్ణయ్య యాదవ్‌కి ఘన నివాళి



**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామానికి చెందిన పావిరాల కృష్ణయ్య యాదవ్ అకాల మరణం యాదవ సమాజానికి తీరని లోటు. వారి మృతి పట్ల పాలడుగు యాదవ సంఘం ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా పాలడుగు యాదవ సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ప్రసాదించాలని యాదవ సంఘం సభ్యులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల అంజయ్య ఆధ్వర్యంలో సభ్యులు బండ శ్రీరాములు, గుదే సింహాద్రి, పావిరాల చంద్రయ్య, వల్లపు సోమయ్య, పావిరాల శ్రీనివాస్, పావిరాల సోమలింగం, పావిరాల అశోక్, పావిరాల మల్లేష్, సంగు శ్రీనివాస్, గుదే మధుసూదన్, పావిరాల శ్రీశైలం,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# బస్తీ దవఖానాలో పోస్టులు భర్తీ చేయాలి ప్రజావాణిలో కలెక్టర్‌కి వినతి పత్రం



**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్తి దవఖానాలను సర్వే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ పేదలకు వైద్యం అందుబాటులో ఉండాలని గత ప్రభుత్వం బస్తి దవఖానాలను ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. భువనగిరి పట్టణంలో రెడ్డి వాడ, తారకరామ నగర్, హనుమాన్ వాడలో బస్తీ దవఖానాలను ఏర్పాటు చేయడమైనది. అర్బన్ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు సరైన అందుబాటులో లేకుండా ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడమైనది.రైలు గేటు అడ్డం ఉండడం వల్ల అక్కడికి ఎవరు ప్రజలు వెళ్లడం లేదు. ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. మూడు సంవత్సరాల నుండి రెడ్డి వాడలో ఉన్న బస్తీ దవఖానాలో డాక్టర్ పోస్టులను భర్తీ చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమని అన్నారు. ప్రజల ఆరోగ్యాలను ఒక వైపు వర్షాలు లేక ఎండలు కొడుతూ వైరస్ బారిన పడుతున్నారు వెంటనే డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని సిపిఐ ఎం పట్టణ కమిటీ కోరింది లేని పక్షంలో హాస్పటల్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ సెక్రటేరియట్ సభ్యులు గంధ మల్ల మాతయ్య, పట్టణ నాయకులు వల్దాస్ అంజయ్య, మన్నె రాజు,తదితరులు పాల్గొన్నారు.

# విత్తన మేళను ప్రారంభించిన కలెక్టర్ దివాకర్



**మీడియా టుడే మధిర:**
మధిర మండలంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తనమేల కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ సోమవారం ప్రారంభించారు. రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నీనో పరిస్థితుల్ని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు తక్కువ నీటితో సాగయ్యే పెసర, మినుము, కంది ,బొబ్బర్లు, నువ్వులు, జొన్నలు మరియు కూరగాయల పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వేసుకోవలసిన విత్తనాలను ప్రభుత్వం తరఫున రైతు వేదికలలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈనెల 27 నుంచి 29 వరకు రైతు వేదికలలో నిర్వహించే విత్తనమేళను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఏడిఏ వాణిశ్రీ ,ఏ ఆర్ ఎస్ శాస్త్రవేత్త నాగస్వాతి, ఏవో సాయి దీక్షిత్, మండల ప్రజాప్రతినిధులు, రైతులు, విత్తన డీలర్లు పాల్గొన్నారు

# పిట్లం రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహణ





**మీడియా టుడే కామారెడ్డి జిల్లా పిట్లం జూలై 27**
మండలంలోని రైతు వేదికలో నేడు విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తన శుద్ధి, పంటల సాగు విధానాలు, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ పద్ధతులపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ నిపుణులు అందించిన సూచనలు, సలహాలను ఆసక్తిగా విన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పెద్ది ఆరోగ్య పరిస్థితుల్లో పార్టీ అంతా ఒకటైతే

# ఈ సొంత నిర్ణయాలు ఏంటి

### గణపురం బిఆర్ఎస్ నాయకులు



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే 27**
గణపురం మండల కేంద్రంలో బీ ఆర్ఎస్ పార్టీ సభ్యులు నిర్వహించిన ప్రెస్ మీట్ లో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు మాట్లాడుతూఅనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని, పూర్తి ఆయురారోగ్యాలతో తిరిగిరావాలని గణపురం మండల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు భగవంతుడిని ప్రార్థిస్తూనమన్నారు భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, పార్టీ ని ముందుకు నడిపే నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి కి అని పలుమార్లు స్పష్టం చేసిన బి ఆర్ ఎస్ అధిష్ఠానం ఆయన అనారోగ్యం పాలైన విషయం తెలియగానే ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులతో పాటు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు వెంటనే స్పందించి, ఆసుపత్రికి వచ్చి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కి షిఫ్ట్ చేయించడం జరిగింది కానీ ఈ భూపాలపల్లి లో మాత్రం నిన్న విచిత్ర ఘటన జరిగింది జిల్లా పార్టీ యంత్రంగం,నాయకులు,కార్యకర్తలు ఇతర పార్టీ పెద్దలు కూడా వాళ్ళ తమ పనులను రద్దు చేసుకొని పెద్ది సుదర్శన్ రెడ్డి కోలుకోవాలని హాస్పిటల్ ఎదుట ఉంటే ఈ భూపాలపల్లి లో మాత్రం శాసనసభ ప్రతిపక్ష నేత మధుసూదనాచారి కుమారుడు ప్రశాంత్ నిన్న ఒక మీటింగ్ నిర్వహించడంపై ఆ మీటింగ్ ఏ పార్టీకి సంబంధించిందో తమకు అర్థం కాలేదని విమర్శించారు టికెట్ అభ్యర్థిత్వంపై నిన్నటి మీటింగ్‌లో ప్రశాంత్ మాట్లాడుతూ "మళ్ళీ నెక్స్ట్ మా నాన్నగారే ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా నిల్చుంటారు" అని చెప్పడంపై ఈ నిర్ణయం మీ నాన్నగారిది లేదా మీ సొంత నిర్ణయమా అని నిలదీశారు. బిఆర్ఎస్ అధిష్టానం కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు ఇప్పటికే స్పష్టం చేస్తూ, రానున్న రోజుల్లో కూడా భూపాలపల్లి బాధ్యతలు గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల్లోనే ఉంటాయని, ఆయనే ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని వెల్లడించారని గుర్తుచేశారు గతంలో కూడా ఇటువంటి ఇలాంటి వాక్యాలు,కోవర్టు రాజకీయాల వల్లే రమణారెడ్డి ఓటమికి బిఆర్ఎస్ పార్టీ ఓటమికి కొందరు బాధ్యులయ్యారన్నారుకేసీఆర్ మధుసూదనాచారి కి ఎంతో గౌరవమిచ్చి ఎమ్మెల్సీ పదవితో పాటు శాసనమండలి ప్రతిపక్ష నేతగా అవకాశమిచ్చారని, అలాంటి గౌరవాన్ని ప్రశాంత్ తన తొందరపాటు చర్యలతో దిగజారుస్తున్నారని మండిపడ్డారు.నిజంగా అభ్యర్థిత్వంపై ఏమైనా ఉంటే నేరుగా అధినేత కేసీఆర్ వద్దకు వెళ్లి మాట్లాడుకోవాలని, అంతేకానీ సొంత నిర్ణయాలు ప్రకటిస్తూ పార్టీ వాతావరణాన్ని, క్రమశిక్షణను దెబ్బతీస్తే బిఆర్ఎస్ కార్యకర్తలు ఎంతమాత్రం క్షమించరని ఈ సందర్భంగా హెచ్చరించారు

# తాజ్పూర్ గ్రామంలో సర్పంచ్ సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనుల పరిశీలన

**మీడియా టుడే,జులై 27/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ లో సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం వీబీజీ రామ్ జీ పథకం క్రింద ఊరికోక ఊట కుంట, ప్రతి రైతుకు ఫారం పండ్ లు,మరియు గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు(మేజిక్ సోక్ పిట్ )ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది.ఇందులో భాగంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ నూతనంగా గ్రామ పంచాయతీ తరుపున ఏర్పాటు చేసిన ఫారమ్ పండ్ ను పరిశీలించడం జరిగింది. మరియు నూతనంగా నిర్మాణమైన ఇండ్లు మరియు ఇతర ఇంకుడు గుంతలు లేని ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించడంతోపాటు సోమవారం రోజు దాదాపు 20 ఇంకుడు గుంతలకు ముగ్గు పోసి పనులు ప్రారంభించడం జరిగింది.అదే విధంగా గతంలో నిర్మించిన ఇంకుడు గుంతలు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాత్రమే కాదు గ్రామంలో ఇంకా ఎవరైనా సరే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించడం జరిగింది. దీనివల్ల భూగర్భ జలాలు మనకు ఎంతో పెరుగుతాయని మురికి నీరు నిల్వ కాకుండా ఉండడంవల్ల అంటు రోగాలు ప్రబలకుండా ఉంటాయని కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవాలని ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ఇంకుడు గుంతకు 6500/- చెల్లిస్తుంది. కావున ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీకి సహకరించాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్



గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాల్ రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, ఎఫ్ ఏ రామస్వామి, కారోబార్ సుగుణాకర్,ఇళ్లకు సంబందించిన యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు దోచుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్



**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్ మిషన్ భగీరథ పథకంలో గత పదేళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు తాగునీరు అందిస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న వేతనాల్లో సగానికి పైగా ఏజెన్సీ దోచుకుంటోందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.? సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ ఢ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది .అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.? ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ"జిల్లాలో మిషన్ భగీరథ పథకంలో లైన్‌మెన్లు,ఫిట్టర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం నిర్ణయించిన వేతనాలను ఇవ్వడం లేదని జూలై 17న జిఎల్బి ఆర్ పంప్ హౌస్ ,తుర్కపల్లి వద్ద జిల్లా జాయింట్ కలెక్టర్ సమక్షంలో కాండిడేట్ వెరిఫికేషన్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులకు వాచ్‌మెన్‌కు ?18,150/–, హెల్పర్‌కు ?19,500/–, ఫిట్టర్‌కు ?23,250/–, చొప్పున వేతనం ఇవ్వాల్సి ఉందనీ కానీ మెగా కంపెనీ మాత్రం కార్మికులకు కేవలం ?10,080/– మాత్రమే చెల్లిస్తూ, నెలకు ఒక్కో కార్మికుడి నుంచి ?13,500/– ల నుండి ?8,000/– ల వరకు దోపిడీ చేస్తోంది" అని ఆరోపించారు.?పెరిగిన నిత్యావసర ధరల దృష్ట్యా నెలకు ?10,000 వేతనంతో కుటుంబాలను పోషించుకోవడం అత్యంత భారంగా మారిందని, అప్పుల పాలవుతూ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల వేతనాలలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.కనీస వేతనం ?26,000/– ఇవ్వాలి. మోసానికి పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.?గత పదేళ్లుగా పనిచేస్తున్న కార్మికులందరికీ వెంటనే అధికారిక ఐడీ కార్డులు జారీ చేయాలి.విధి నిర్వహణలో పాము కాటుకు గురైన లైన్‌మెన్ కావాడి రమేష్ పూర్తి వైద్య ఖర్చులు మేఘకంపనీ భరించాలని, వారి కుటుంబాన్ని మెగా కంపెనీ యాజమాన్యం ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.రాత్రి వేళల్లో విధులు నిర్వహించే కార్మికులకు టార్చ్ లైట్లు, నైట్ సూట్లు, రెయిన్ కోట్లు మరియు అవసరమైన సేఫ్టీ కిట్లు అందించాలి. ?క్షేత్రస్థాయి ప్రయాణాలు, ప్రమా దకర విధుల దృష్ట్యా ప్రతినెల ?5,000/– ట్రావెల్/పెట్రోల్ అలవెన్స్ చెల్లిం చాలన్నారు. ?కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని కల్లూరి మల్లేశం హెచ్చరి ంచారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ మల్లేశం జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, కుమారస్వామి, జంగయ్య, నాయ కులు శ్రీకాంత్ నవీన్, వెంకటేష్, మహేష్ ,ప్రశాంత్, యాదగిరి ,చంద్రమౌళి, అశోక్,మల్లేష్, రవి,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం: ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మధు (మీడియా టుడే )**
అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గారు ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, కుమ్మరిపాడు, గుట్టగూడెం పంచాయితీ పరిధిలోని మామిళ్లగూడెం మరియు ములకలపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 46 లక్షల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రారంభించడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. అదేవిధంగా సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు.అనంతరం చాపరాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (వీరాూ) ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులు బొల్లెపూగు సిసింద్రీ, గద్దల సంధ్య, కొంద్రు నాగమణి, సిద్దెల సంధ్యల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశాలు చేయించారు.అదేవిధంగా కుమ్మరిపాడు గ్రామంలో పేదల కలల సౌధాలైన 6 ఇందిరమ్మ ఇళ్లను (లబ్ధిదారులు పడ్డం నాగమణి, పడ్డం కృష్ణవేణి, పడ్డం రాణి, పడ్డం ఉమారాణి, పడ్డం రమిత, నన్నపనేని మాణికుమారి) ఎమ్మెల్యే గారు ఘనంగా ప్రారంభించారు.గుట్టగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే మామిళ్లగూడెం గ్రామంలో లబ్ధిదారు సడియం కుమారి ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ములకలపల్లి రైతు వేదిక వద్ద నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా రూ. 5,33,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో దోహదపడతాయన్నారు. అభివృద్ధి పనులు ప్రజలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాహిర్ గారు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి గారు, మాజీ సర్పంచ్ కారం సుధీర్ గారు,ా×= మండల ఇంచార్జ్ మద్దిశెట్టి సత్యప్రసాద్ గారు,ములకలపల్లి సర్పంచ చంద్ర లేఖగారు,పాలకుర్తి రత్నం గారు జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్,సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పేటేటి నరసింహారావు గారు, ,అమర్నాథ్ గారు,కరుటూరి కృష్ణ గారు యూత్ కాంగ్రెస్ నాయకులు సుమిత్ గారు,ా×= కోఆర్డినేటర్ సురభి రాజేష్ గారు,ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి గారు,బూరుగుపల్లి పద్మశ్రీ ఎబ్లాక్ మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.....

# గిరిజన రైతులకు న్యాయ హక్కులపై విస్తృత అవగాహన

## నాల్సా సంవాద్ కార్యక్రమంలో భాగంగా లోతువాగులో న్యాయ చైతన్య సదస్సు

## చట్టాలు తెలుసుకుంటేనే హక్కులు పరిరక్షించుకోవడం సాధ్యం - పీఎల్‌వీ ముత్తవరపు జానకిరామ్




**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 వినోద్ మీడియా టుడే** గిరిజన రైతులు తమ హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉంటేనే భూములు, జీవనోపాధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలను సమర్థవంతంగా పొందగలరని జిల్లా పారా లీగల్ వాలంటీర్ (పీఎల్‌వీ) ముత్తవరపు జానకిరామ్ అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న నాల్సా సంవాద్ కార్యక్రమంలో భాగంగా సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ పరిధిలోని పడిగ గుంపులో గిరిజన రైతులకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ముఖ్యంగా గిరిజనుల భూ హక్కులను పరిరక్షించేందుకు ప్రత్యేక చట్టాలు అమలులో ఉన్నాయని చెప్పారు. అయితే అవగాహన లేకపోవడం వల్ల అనేక మంది గిరిజనులు తమ హక్కులను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం (ఖీశీతీవర్ =అస్త్రష్ట్రం ాూష్), ఆర్ఓఎఫ్ఆర్ (=ాఖీ=), ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న 1/70 నియంత్రణ, పోడు భూముల హక్కులు, భూముల బదలాయింపు నిబంధనలు, గ్రామసభ అధికారాలు వంటి అంశాలను రైతులకు సులభమైన భాషలో వివరించారు. భూములకు సంబంధించిన పత్రాలను భద్రపరచుకోవాలని, సమస్యలు తలెత్తినప్పుడు అధికారులను లేదా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని సంప్రదించాలని సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బంధు, రైతు బీమా, పంటల బీమా, ఉపాధి హామీ పథకం, ఉచిత విద్యుత్, కనీస వేతనాల చట్టం, నాణ్యమైన విత్తనాల వినియోగం, వ్యవసాయ శాఖ అందించే సాంకేతిక సేవల గురించి సమగ్రంగా వివరించారు. ప్రతి అర్హులైన రైతు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని పొందేందుకు అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం గురించి కూడా అవగాహన కల్పించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా పేదలు, గిరిజనులు, మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు, మధ్యవర్తిత్వ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరూ న్యాయాన్ని కోల్పోకూడదని, అవసరమైన వారు నిర్భయంగా ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని కోరారు. న్యాయం అందరికీ చేరాలనే లక్ష్యంతోనే నాల్సా సంవాద్ కార్యక్రమం నిర్వహించబడుతోంది. చట్టాలపై అవగాహన పెరిగితే గిరిజనుల హక్కులు మరింత బలోపేతం అవుతాయి. హక్కులను తెలుసుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత, వాటిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం" అని ముత్తవరపు జానకిరామ్ పేర్కొన్నారు. సదస్సులో పాల్గొన్న రైతులు తమ భూ హక్కులు, పోడు భూములు, ప్రభుత్వ పథకాలు, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలపై సందేహాలను వ్యక్తం చేయగా, పీఎల్‌వీ వాటికి సమగ్ర సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమం అనంతరం న్యాయ అవగాహనకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి, గ్రామస్థులు చట్టాలపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పడిగ రామారావు, పడిగ శంకరమ్మ, తాటి శ్యామల, కుంజ రాధ, మెట్ల సంధ్యారాణి, మెట్ల ఆదిలక్ష్మి, మెట్ల మాణిక్యమ్మతో పాటు గ్రామానికి చెందిన పలువురు గిరిజన రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

## 17 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 27 :** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## - తాజా ,మాజీ ఎంపీపీ పాండు గౌడ్ - సర్పంచ్ భవాని బాలకిషన్

## - మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ



**మర్కూక్ జూలై 27(మీడియా టూ డే )**

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం సమాజ బాధ్యత అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మృతిచెందిన రాజంగారి సత్తెమ్మ కుటుంబానికి స్థానిక ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీపీ పాండు గౌడ్, స్థానిక సర్పంచ్ భవాని బాలకిషన్,మర్కూక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, గ్రామ పెద్దలు, దాతలు కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి,కుటుంబం ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమం లో కర్రోళ్ల నర్సింలు బాలయ్య కృష్ణ ,మాజీ యూత్ ప్రెసిడెంట్ కుమ్మరోళ్ళ కర్నాకర్, దేవయ్య, లక్ష్మణ్,బిక్షపతి,నర్సింలు. బిక్షపతి ,కొండనోళ్ళ నరేష్ ,కొండనోళ్ళ ప్రశాంత్ ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా : జూలై 27** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి అదనపు కలెక్టరు (106) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బమ్మెర పోతన స్మృతి వనం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, జూలై 27, మీడియా టుడే:-** బమ్మెర పోతన స్మృతి వనం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.సోమవారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బమ్మెర పోతన స్మృతి వనం సమగ్ర అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బమ్మెర అభివృద్ధి పనులకు సంబంధించిన సవరించిన అంచనాలను (=వజఅంవ జూఅఖ్షవ) త్వరితగతిన ఖరారు చేసి, టెండర్ ప్రక్రియను ఆలస్యం లేకుండా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. చీఫ్ ఇంజనీర్, ఆర్‌అండ్‌బి శాఖ టెండర్ ప్రక్రియను అత్యవసరంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.పర్యాటక శాఖతో సమన్వయం చేసుకొని నిధుల సమీకరణకు చర్యలు తీసుకోవాలని, పనులను దశలవారీగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, పరిపాలనా అనుమతులను త్వరితగతిన పూర్తి చేసి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బమ్మెర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారావు, ఇరిగేషన్ శాఖ, పర్యాటక శాఖ, ఆర్‌అండ్‌బి శాఖ, సంబంధిత శాఖల అధికారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్ బిబినగర్ - సిఎంఎఫ్ఎమ్,ఇంటి విభాగాలచే మొబైల్ మెడికల్ యూనిట్ శిబిరం



**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు(ఎం)మండలం మోరిపిరాలలో గ్రామంలో ఉచిత మొబైల్ మెడికల్ యూనిట్ (ఎమ్ఎమ్యు) ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. ఈ శిబిరాన్ని ఎయిమ్స్ బిబినగర్‌కు చెందిన కమ్యూనిటీ & ఫ్యామిలీ మెడిసిన్ (సిఎంఎఫ్ఎమ్) విభాగం మరియు ఇఎన్టి విభాగం సంయుక్తంగా నిర్వహించాయి. ఈ శిబిరంలో మొత్తం 80 మంది రోగులను పరీక్షించి, చికిత్స అందించారు. ఈ శిబిరంలో అందించిన సేవలలో ఇఎన్టి నిపుణులచే క్లినికల్ పరీక్ష మరియు కౌన్సెలింగ్‌తో తల మరియు మెడ క్యాన్సర్ల స్క్రీనింగ్, మానసి నోటి పుండ్లు, నోటి కుహరంలో తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు, మింగడంలో ఇబ్బంది మరియు నిరంతర గొంతు బొంగురు వంటి సాధారణ హెచ్చరిక సంకేతాలపై నోటి క్యాన్సర్ గురించి ఆరోగ్య ప్రసంగం, మరియు ప్రమాద కారకాలుగా పొగాకు మరియు వక్కపలుకుల వాడకంపై కౌన్సెలింగ్ ఉన్నాయి. హాజరైన వారందరికీ రక్తపోటు (బిపి) మరియు రాండమ్ బ్లడ్ షుగర్ (ఆర్బీఎస్) పరీక్షలతో కూడిన సాధారణ ఆరోగ్య తనిఖీతో పాటు, మధుమేహం మరియు అధిక రక్తపోటు వంటి అంటువ్యాధులు కాని వ్యాధుల (ఎన్సిడిల) కోసం స్క్రీనింగ్ నిర్వహించబడింది. క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు, ఎన్సిడిల నివారణ మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై ఆరోగ్య విద్య మరియు అవగాహన సదస్సులు నిర్వహించబడ్డాయి. తదుపరి మూల్యాంకనం మరియు నిర్వహణ అవసరమైన రోగులను ఫాలో-అప్ సంరక్షణ కోసం ఎయిమ్స్ బిబినగర్‌కు రిఫర్ చేయడం జరిగింది. గ్రామీణ సమాజాలకు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం మరియు సాధారణ వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించడాన్ని ప్రోత్సహించడం ఈ శిబిరం యొక్క లక్ష్యం. మోరిపిరాల నివాసితులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని అభినందించారు. ఈ శిబిరాన్ని ఎయిమ్స్ బిబినగర్‌లోని సిఎంఎఫ్ఎం జబీబీవీ మరియు ఇఎన్టి విభాగాల అధ్యాపకులు, రెసిడెంట్లు మరియు సిబ్బందితో పాటు ఎంఎంయు బృందం సమన్వయం చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజోజు ధనమ్మ శంకరయ్య,గ్రామ ప్రజలు,వైద్య సిబ్బంది,గ్రామ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ను కలిసిన సిలివేరి ఇంద్రగౌడ్



**మర్కుక్ జూలై 27 మీడియట్ టుడే** గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం మరియు చేరికలు మరియు గజ్వేల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు గత బీ=ాా ప్రభుత్వం అధికరంలో ఉన్నపుడు ఉన్న సమస్యలు మరియు ఇప్పుడున్న కాంగ్రెస్ హయాంలో నెలకొన్న సమస్యల గురించి మాట్లాడడం జరిగింది. సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేయాలని సూచించారు. మీకు ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుదని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇంద్ర గౌడ్ వెంట, ప్రభాకర్ ,అలీ,రమేష్ ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# మెదక్ వేణుగోపాల స్వామి ఆలయ అభివృద్ధికి నూతన కమిటీ ఏర్పాటు



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 27**

మెదక్ పట్టణంలోని 25వ వార్డు బ్రాహ్మణ వీధిలో ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం అభివృద్ధి కోసం స్థానిక ప్రజలు, వార్డు పెద్దలు, భక్తులు సమావేశమై నూతన ఆలయ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పనిముక్కల మనోజ్ కుమార్ యాదవ్ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా కామంటి గోపాల్, మేకల రాజు, ప్రధాన కార్యదర్శిగా మేకల తేజ, కార్యదర్శులుగా మేకల శివకుమార్, బోసగిరి భరత్, పూల శ్రీకాంత్, కోశాధికారిగా పనిముక్కల సాయి కుమార్ యాదవ్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులు, సలహాదారులను కూడా నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పనిముక్కల మనోజ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, భగవంతుని సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఆలయ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. 25వ వార్డు ప్రజలతో పాటు మెదక్ పట్టణంలోని ప్రముఖులు, దాతలు, భక్తులు అందరూ ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అందరి సహకారంతో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ చేపడతామని తెలిపారు.

# శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో వైభవంగా వర్షయాగం హుండీ ఆదాయం రూ.3,79,513



**మీడియా టుడే న్యూస్,జూలై 27,గీసుకొండ** మండలంలోని శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు తేదీ (సోమవారం) ఉదయం 10.00 గంటలకు అత్యంత వైభవంగా వర్షయాగం కార్యక్రమం నిర్వహించారు. ఈ పుణ్య కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు నందనం కవిత, సూర్యతండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర, కొమ్మాల గ్రామ సర్పంచ్ కన్నెబోయిన యమునా -- ప్రవీణ్ దంపతులు, గ్రామ ప్రముఖులు, అర్చకులు,దేవస్థాన సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు నందనం కవిత పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ హుండీ ద్వారా మొత్తం రూ. 3,79,513 (మూడు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల పదమూడు రూపాయలు) ఆదాయం సమకూరింది. హుండీ లెక్కింపు కార్యక్రమంలో సూర్యతండా సర్పంచ్ బానోతు రాఘవేంద్ర,శ్రీవల్లి సేవా సమితి వరంగల్ సభ్యులు, అర్చకులు,దేవస్థాన సిబ్బంది,భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎల్ఓసి అందజేత



**రాయికల్-మీడియా టుడే-జూలై 27:**
రాయికల్ మండలం మూటపల్లి గ్రామానికి చెందిన తొగరి ఆశమ్మ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. ఆశమ్మ పరిస్థితి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు తెలుపగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి సోమవారం బాదిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ?ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, బాధితురాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాష వైభవాన్ని చాటాలి



**రాయికల్-మీడియా టుడే-జూలై 27:**
తెలుగు భాష వైభవాన్ని చాటే విధంగా జాతీయ తెలుగు సాహిత్య పరిషత్ తెలుగు విశేష ప్రతిభ పురస్కారాలను అందిస్తుందని కార్యనిర్వహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ తెలిపారు. డిల్లీలో కేంద్ర ఉక్కు గనుల మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మను జాతీయ తెలుగు సాహిత్య పరిషత్ సభ్యులు కలిశారు. ఈ బృందంలో పురస్కార గ్రహీతలు బొల్లు రాంమోహన్, చెరుకు మహేశ్వర శర్మ, వాసరవేణి పరుశురాములు, కామని లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పాత్రికేయులపై చర్యలు తీసుకోవాలి



రాయికల్-మీడియా టుడే-జూలై 27:
రాయికల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పాత్రికేయులమని చెప్పుకుంటూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నకిలీ పాత్రికేయులపై చర్యలు తీసుకోవాలని ఏఎస్సై సైఫుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చింతకుంట సాయికుమార్, ప్రధానకార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ లు మాట్లాడుతూ ఇటీవల కొందరు వ్యక్తులు వాహనాలకు ప్రెస్ స్టికర్లు వేసుకుని కనీస విద్యార్హత, అవగాహన లేకున్నా విలేకరులమని చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పలు గ్రామాలలో అసాంఘిక చర్యలకు పాల్పడుతున్న వీరిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు నాగమల్ల శ్రీకర్, ఎండి ముజాఫర్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉపాధ్యక్షులు సింగని శ్యామ్ సుందర్, యాచమనేని కిరణ్, వాసం లింబాద్రి, గంగాధరి సురేష్ , ఇమ్మడి విజయ్ కుమార్, ఎద్దండి జితెందర్, అనుపురం లింబాద్రి గౌడ్, గన్నవరం గంగాధర్, కోమటిరెడ్డి కిష్టారెడ్డి, చెలిమెల మల్లేశం, ఇర్ఫాన్, గట్టుపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడు రాహుల్ కలను సాకారం చేసిన సీపీ సుమతి బడుగుల

**పోలీస్ అధికారి కావాలన్న చిరకాల కోరిక నెరవేర్చిన కమిషనర్**

**సీపీ కుర్చీలో కూర్చోబెట్టి పోలీస్ క్యాప్ ధరింపజేసి అభినందనలు**

**మానవత్వం చాటిన మల్కాజిగిరి పోలీసులు**



**ఉప్పల్, జులై 27 (మీడియా టుడే ప్రతినిధి)**
పుట్టుకతోనే దివ్యాంగుడైన రాహుల్‌కు పోలీస్ అధికారి కావాలన్న చిరకాల కోరికను మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ శ్రీమతి సుమతి బడుగుల, ఐపీఎస్ నెరవేర్చారు .మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయానికి రాహుల్‌ను ఆహ్వానించిన సీపీ సుమతి బడుగుల, ఆయనను తన కుర్చీలో కూర్చోబెట్టి పోలీస్ క్యాప్ ధరింపజేశారు. అనంతరం ఆప్యాయంగా పలకరిస్తూ పోలీసు సేవల గురించి వివరించి అభినందించారు. తన చిరకాల కోరిక నెరవేరడంతో రాహుల్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పోలీస్ అధికారి వేషధారణలో కనిపించిన రాహుల్ ముఖంలో వెల్లివిరిసిన చిరునవ్వు అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.విధి నిర్వహణలో కర్తవ్యనిష్ఠతో పాటు సమాజం పట్ల మానవత్వం కూడా పోలీసు శాఖ బాధ్యతేనని ఈ కార్యక్రమం ద్వారా మల్కాజిగిరి పోలీసులు మరోసారి చాటిచెప్పారు. దివ్యాంగుడి చిరకాల కోరికను నెరవేర్చిన కమిషనర్ సుమతి బడుగుల చర్యపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

# విరివిగా మొక్కలు నాటాలి

## నాటిన మొక్కలను సంరక్షించాలి - రూరల్ ఎస్సై యాకూబ్



**కోదాడ, జులై 27 (మీడియా టుడే)-:**
ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని రూరల్ ఎస్సై యాకూబ్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో సోమవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ రూరల్ ఎస్సై యాకుబ్, గ్రామ సర్పంచి పాలకి సురేష్ పాల్గొని మొక్కలు నాటినారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని తెలిపారు. ఈరోజు వర్షాలు రాకపోవడానికి సరైన మొక్కలు లేకపోవడమే దీనికి కారణం అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉపసర్పంచి పత్తిపాక రమాదేవి, వార్డ్ మెంబర్ దాసరి ఉమా, పత్తిపాక వెంకటేశ్వర్లు, దాసరి వీరబాబు, కానిస్టేబుల్స్ ధనుంజయ్, రాజేష్, నాగేంద్రబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రవాసి యోజన కార్యక్రమం

**మీడియా టుడే, జూలై27/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం అనంతరం గ్రామంలో సోమవారం రోజు బీజేపీ ప్రవాసి యోజన కార్యక్రమంలో భాగంగా బూత్ నంబర్లు 238, 239 సమావేశాలు నిర్వహించి, బూత్ కమిటీలను పునర్వ్యవస్థీకరించి నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురలీధర్ రెడ్డి మాట్లాడుతూ,"అనంతరం గ్రామానికి వచ్చే ప్రతి రూపాయి అభివృద్ధి నిధులు కేంద్ర ప్రభుత్వమే అందిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకమైన, అవినీతి రహిత, ప్రజా సంక్షేమ పరిపాలనను అందిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోంది" అని అన్నారు. అనంతరం బీఎల్‌వోలు (బిఎల్ఓలు), బీఎల్ఏ-2 (బిఎల్ఎ-2)లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి, ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చడం, పార్టీ సంస్థాగత బలోపేతంపై సమగ్రంగా చర్చించారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.తదుపరి గుండాల గ్రామంలో బీజేపీ కార్యకర్త మహేష్ నివాసంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి మధ్యాహ్న భోజనంలో పాల్గొని, కార్యకర్తలతో ఆత్మీయంగా ముచ్చటించారు.



# ఆర్థిక సాంఘిక రాజకీయ సమానత్వం కోసం జరిగే పోరాటాలకు సిద్ధం అవుదాం

**కులవివక్షత సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం**

**ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి - నూతన కమిటీల నిర్మాణాలపై నాయకత్వం శ్రమించాలి**

**మడిపల్లి శ్యాం బాబు మాదిగ - ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జయశంకర్ భూపాలపల్లి ఇంచార్జీ**



**భూపాలపల్లి/ మీడియా టుడే 27**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంట్రాక్టర్ అసోసియేషన్ బిల్డింగ్ హాల్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర జిల్లా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి మడి పెల్లి శ్యాంబాబు మాదిగ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీలను ప్రతి కులానికి తగ్గాలని మన చేసిన పోరాటంలో విజయం సాధించామని మన న్యాయమైన పోరాటంలో మన సంకల్పబలం నిరంతర శ్రమ మన జాతి చేపట్టిన ఐక్యత వివిధ సందర్భాల్లో మనం చెప్పిన శక్తి ప్రదర్శన వల్ల వర్గీకరణ సాధించడం జరిగిందని వారు అన్నారు కేవలం ఎస్సీ అందుకున్న సాధన కోసం అయినప్పటికీ సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి ఉపయోగపడే విధంగా ఎన్నో పోరాటాలు చేసి సమాజంలో అన్ని పేద వర్గాలకు రెండు రకాలైన ఫలాలు అందించామని కూడా జాతి సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని వారు అన్నారు ఇందుకోసం జరిగే సంగ్రామానికి ముందుగా మనం చేసే ఈ నిర్మాణం గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు జరిగే తీరాలని అన్ని విభాగాలకు గ్రామ మండల స్థాయిలో నూతన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నాయకులు అహర్నిశలు కష్టపడాలని ఆ కమిటీలు అన్ని విభాగాలకు ఉండేలా చూడాలని మనలో కలుపుకొని కలిసొచ్చే వర్గాలను వివిధ వర్గాల విముక్తి సైన్యానికి తీర్చిదిద్దడానికి అది సహకరిస్తుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు మారపాక లక్ష్మయ్య మాదిగ బొల్లి బాబు మాదిగ నోముల శ్రీనివాస్ మాదిగ మొలుగూరి రవీందర్ మాదిగ తోర్నాల రాజేందర్ మాదిగ అంతడుపుల సురేష్ మాదిగ మంద తిరుపతి మాదిగ మామిడి రవి మాదిగ రేణిగుంట సంపత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు చంటి మాదిగ ఎర్ర భద్రయ్య మాదిగ బట్టు శ్రీనివాస్ మాదిగ దోర్నాల భరత్ మాదిగ కొండమల్ల విష్ణు మాదిగ పుల్యాల రాజయ్య మాదిగ పంగరాజయ్య మాదిగ ఆరెపల్లి రాజు మాదిగ బొట్ల రమేష్ మాదిగ సావటి సంతోషి మాదిగ వక్కల రాజయ్య మాదిగ బోడికల రాజు మాదిగ దాసరి నగేష్ మాదిగ చింతకుంట సదానందం మాదిగ కొయ్యల భాస్కర్ మాదిగ కొలుగూరి శ్రీకాంత్ మాదిగతదితరులు పాల్గొన్నారు

# ఆధార్‌లో వివరాలు తప్పనిసరిగా నమోదు, నవీకరణ చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ నగేష్ - 0--5 ఏళ్ల చిన్నారులు, తొలిసారి నమోదు చేసుకునే వారికి ఉచిత ఆధార్ నమోదు**




**మెదక్ జిల్లా మీడియా టుడే ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి , జూలై 27:**
ప్రతి పౌరుడు తమ ఆధార్‌లోని వివరాలను పూర్తిగా, సక్రమంగా నమోదు చేసుకోవడంతో పాటు అవసరమైనప్పుడు నవీకరించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ-డిస్ట్రిక్ట్ అధికారులు, ఆధార్ కేంద్రాల నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సకాలంలో పొందాలంటే ఆధార్‌లో పేరు, జన్మతేదీ, చిరునామా, మొబైల్ నంబర్, ఇ-మెయిల్ (ఉన్నట్లయితే), బయోమెట్రిక్ వివరాలు వంటి సమాచారం ఖచ్చితంగా, తాజా సమాచారంతో ఉండాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బ్యాంకింగ్ సేవలు, విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలు, పెన్షన్లు, రేషన్, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, రైతులకు అందించే ఆర్థిక సహాయం తదితర సేవలన్నింటికీ ఆధార్ కీలక గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతోందనిపేర్కొన్నారు.ప్రత్యేకించి చిన్నారులు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు తమ ఆధార్ వివరాలను తప్పనిసరిగా ఒకసారి పరిశీలించి అవసరమైతే వెంటనే నవీకరించుకోవాలని సూచించారు. ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం చేయడం ద్వారా ఓటీపీ ఆధారిత సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. 0--5 సంవత్సరాల పిల్లలకు, తొలిసారి ఆధార్ నమోదు చేసుకునే వారికి ఉచితంగా నమోదు సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 0--5 సంవత్సరాలు, 5--15 సంవత్సరాల వయస్సు పూర్తయిన పిల్లలకు బయోమెట్రిక్ వివరాలను తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందని, తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆధార్ కేంద్రాన్ని సందర్శించాలని సూచించారు.ఆధార్ నమోదు లేదా నవీకరణ కోసం సమీపంలోని ఆధార్ నమోదు కేంద్రాలు, పోస్టాఫీసులు, బ్యాంకులు లేదా ప్రభుత్వం గుర్తించిన సేవా కేంద్రాలను సంప్రదించాలని తెలిపారు. అలాగే ఆధార్‌కు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని, అధికారిక కేంద్రాల్లోనే సేవలు పొందాలని ప్రజలకు సూచించారు.జిల్లాలోని ప్రతి కుటుంబం తమ ఆధార్ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైన సవరణలు, నవీకరణలు వెంటనే పూర్తి చేసుకోవాలని అదనపు కలెక్టర్ నగేష్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సందీప్, మీ సేవ కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకై నోటిఫికేషన్ జారీ

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 27**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మహిళా, పిల్లలు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ పరిధిలో గల ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు సిరిసిల్ల పరిధిలో (43) ఌ ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు వేములవాడ పరిధిలో (12) ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్ల పోస్టులు భర్తీ చేయడానికి వేర్వేరు నోటీపికేషన్ లు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ ఌ జిల్లా మెజిస్ట్రేట్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక అర్హులైన మహిళ అభ్యర్థినుల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు కోరనైనది.దరఖాస్తు ప్రారంభ తేది: 28/07/2026 ఉదయం 11.30 నుండి . దరఖాస్తు చివరి తేది: 07/08/2026 సాయంత్రము 5.00 గంటల వరకువెబ్ సైట్: దరఖాస్తులను https://mis.tgwdcw.in/లోమాత్రమే మర్పించవలెను.జిల్లా పరిధిలోని ఐ.సి.డి.యస్ ప్రాజెక్టు సిరిసిల్ల ఖాళీ పోస్టుల వివరములు క్రమ సంఖ్యICDS ప్రాజెక్టు పేరుఅంగన్వాడీ టీచర్లురిమార్కులు సిరిసిల్ల 43 2 వేములవాడ 12మొత్తము 55 .అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి ఉండవలసిన అర్హతలు: విద్యార్హత: అభ్యర్థిని తప్పనిసరిగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండవలయును. వయస్సు: 01/07/2026 నాటికి 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల లోపు ఉండాలి.స్థానికత: దరఖాస్తు చేసుకోబోయే మహిళలు సంబంధిత అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా స్థానిక వాస్తవ్యులై ఉండాలి. గ్రామీణ ప్రాంతానికి సదరు గ్రామ పంచాయతీకి, పట్టణ ప్రాంతానికి సంబంధిత వార్డ్ కు చెందిన వారై ఉండాలి. ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన పోస్టులకు ఆయా హామ్లెట్/ఆవాసం లేదా గ్రామపంచాయతీకి చెందిన వారు మాత్రమే అర్హులు.నివాస ధృవీకరణ: తహసిల్దార్ గారిచే నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఒక సంవత్సరము లోపు తీసుకున్న నివాస ధ్రువీకరణ పత్రము తప్పనిసరిగా జతపర్చాలి. అభ్యర్థుల ఎంపిక విధానం:1. ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ నకు : 70 మార్కులు. 2.ప్రత్యేక కేటగిరీలు: వితంతువులు -5 మార్కులు,3.అనాథలు - 10 మార్కులు, 4.దివ్యాంగులు - 5 మార్కులు. 5.జిల్లా ఎంపిక కమిటీ ఇంటర్వ్యూ : 10 మార్కులు.మొత్తము: 100 మార్కులు.ఆన్ లైన్ అప్లోడ్ చేయవలసిన ధ్రువపత్రాలు (Scanned Copies) పుట్టిన తేది ధృవీకరణపత్రము (రూజ).తహసిల్దార్ చే జారీ చేయబడిన కుల మరియు నివాస ధృవీకరణ పత్రములు ఇటీవల తీసుకున్నదై ఉండాలి . ఇంటర్ / ఆ పై విద్యార్హతల మార్కుల జాబిత (memo).ఓటర్ ఐ.డి లేదా ఆధార్ కార్డ్ ఒక సంవత్సరం లోపు బజూఖ్వ చేసినది ఉండాలి.ప్రత్యేక కేటగిరీ వర్తించే వారు(Special category) : సదరం సర్టిఫికేట్ (దివ్యాంగులు),భర్త మరణ ధృవీకరణ పత్రము (వితంతువులు), లేదా అనాధ సర్టిఫికేట్. గమనిక:కేవలం ఆన్ లైన్ https://mis.tgwdcw.in/ లో వచ్చిన దరఖాస్తులు మాత్రమే అనుమతించబడును. అభ్యర్థులు యొక్క మ్యాన్యువల్ దరఖాస్తులను లేదా గతం లో ఇచ్చిన దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లో స్వీకరించబడవు. దరఖాస్తుదారులు రశీదు భద్రపరచుకొని ధృవీకరణ సమయం లో సమర్పించాలి. ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయుటకు లేదా నోటిఫికేషన్ సవరించుటకు లేదా నోటిఫికేషన్ లో మార్పులు చేయుటకు పోస్టుల సంఖ్య పెంచుటకు లేదా తగ్గించుటకు లేదా అవసరమైన ఇతర నిర్ణయాలు తీసుకొనుటకు జిల్లా కలెక్టర్ ఌ జిల్లా మెజిస్ట్రేట్/చైర్మన్, రాజన్న సిరిసిల్ల జిల్లా పూర్తి అధికారం కలదు. అని ప్రకటనలో తెలిపారు

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103